


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 3 డిసెంబర్ 2025 12 పేజీలు


## ఎగువ మానేరు కాలువ ఇలా..
# నీరు ముందుకెళ్ళేదేలా..?

- నర్మాల ఎడమ కాలువలో పేరుకు పోయిన చెత్త చెదారం
- ఆయకట్టు అన్నదాతల ఆందోళన
- పూడిక తీయకుంటే చివరి ఆయకట్టుకు నీరు ప్రశ్నార్థకమే..?
- చివరి ఆయకట్టుకు నీరందేనా..?





**సూర్య గంభీరావుపేట**

యాసంగి సీజన్ వరి నాట్లు వేయడానికి సమయం దగ్గర పడుతుండడంతో ఆయకట్టు రైతులలో ఆందోళన నెలకొంది. ఎగువ మానేరు కుడి, ఎడమ కాలువలను పట్టించుకునే నాధుడే లేడని అన్నదాతలు మండిపడుతున్నారు. గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ఎడమ కాలువలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలతో నిండిపోయింది. సాగునీరు ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. అధికారుల నిర్లక్ష్యం తోనే కాలువలు ఇలా అధ్వానంగా తయారయ్యాయని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నార్లు పోసు కోవడానికి రైతులు నీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. కానీ నీటి విడుదల చేస్తే చివరి ఆయకట్టు వరకు (మిగతా 2లో)

## సోదరుడి హత్యను
# ప్రమాదంలా నాటకం

- ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కిరాతకం
- ముగ్గురు అరెస్ట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలో జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి, ఇన్సూరెన్స్ డబ్బుల కోసం అన్నను అమానుషంగా హత మార్చిన ఘటనను బయట పెట్టారు. మంగళవారం పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపిన వివరాల ప్రకారం సుమారు రూ.1.50 కోట్ల అప్పుల్లో చిక్కుకున్న మామిడి నరేష్ (30), తన మానసిక పరిపక్వత లేని అన్న మామిడి వెంకటేష్ (37) పేరుపై ఐసీఐసీఐ, ఎస్‌బీఐ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఆదిత్య బిర్లా, టాటా ఏఐజీ వంటి సంస్థల నుంచి రూ. 4.14 కోట్ల విలువైన ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నాడు. అన్న చనిపోతే మొత్తం ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయని, అప్పులు తీరుతాయని భావించి నరేష్ దారుణమైన ప్లాన్ తయారుచేశాడు. తన స్నేహితుడు రాకేశ్, టిప్పర్ డ్రైవర్ మునిగాల ప్రదీప్‌లను (మిగతా 2లో)




## గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా,
# నిష్పక్షపాతంగా నిర్వహించడానికి చర్యలు

- పోలీసు కమిషనర్ గౌష్ ఆలం
- కరీంనగర్‌లో సీపీ పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు
- నామినేషన్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో భద్రతా ఏర్పాట్లు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి, రెండవ విడత పోలింగ్ ప్రక్రియను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పోలీసు కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం పటిష్ట చర్యలు చేపట్టారు. రెండవ విడత నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద, అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను సీపీ మంగళవారం నాడు (మిగతా 2లో)



# మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక వైద్య కేంద్రం

- కార్మికులు, సిబ్బందికి రూ.30 లక్షల జీవిత బీమా
- మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో



## నామినేషన్ కేంద్రాన్ని
# తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్..



- బోయినపల్లి ఏఎంసీలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన

**సూర్య బోయినపల్లి**

గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. బోయినపల్లిలోని ఆర్‌ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ (మిగతా 8లో)

# ఎగువ మానేరు కాలువ ఇలా... నీరు ముందుకెళ్లేదేలా..?

**(మొదటి పేజీ తరువాయి)**

నీరందుతుందో లేదోనని అన్నదాతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**- అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం..**

ఎగువ మానేరు ఎడమ కాలువ చెత్తా చెదారంతో పూర్తిగా అధ్వానంగా తయారయింది. అధికారుల నిర్లక్ష్యంతో ఏండ్లుగా కాలువలో పూడికతీత పనులు చేపట్టడం లేదు. ప్రాజెక్టులో పుష్కలంగా సాగునీరు ఉన్న చివరి పొలాలకు నీరు చేరని దుస్థితి నెలకొంది.

**- కుడి ఎడమ కాలువల ద్వారా...**

ఎగువ మానేరు ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల ద్వారా దాదాపు 13వేల ఎకరాల పైచిలుకు సాగునీరు అందించారు. కుడి కాలువ ద్వారా గంభీరావుపేట ముస్తాబాద్ ఎల్లారెడ్డిపేట మండలాల పరిధిలో 13వేల ఎకరాల ఆయకట్టు, ఎడమ కాలువ ద్వారా నర్మాల, గంభీరావుపేట గ్రామాలలో 600ఎకరాల ఆయకట్టు ఉంది.

**- నిధుల లేమితో...**

ఇరిగేషన్ అధికారులు కుడి ఎడమ కాలువలకు మరమ్మతులు, చెత్తాచెదారం తొలగించేందుకు రూ. 60కోట్లతో ప్రతిపాదనలు పంపించిన నిధులు మంజూరి కాలేదు. యాసంగి సాగునీటికి ముందే కుడి ఎడమ కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు ముల్ల పొదలు పిచ్చి మొక్కలు తొలగిస్తేనే చివరి ఆయకట్టు రైతుకు నీరు అందుతుందని రైతులు అధికారులను



కోరుతున్నారు.

**- కాలువలను శుభ్రం చేయాలి.**



యాసంగి సాగునీటి కంటే ముందే కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించాలి. మానేరు ప్రాజెక్టులో నిండుగా నీరు ఉన్న కాలువల శుభ్రం చేయకపోతే చివరి ఆయకట్టు వరకు నీరు అందగా పొలాలు ఎండిపోతాయి. కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో నీరు ముందుకు వెళ్లక రైతులందరం నానా అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి చివరి ఆయకట్టు రైతుకు నీరందే విధంగా చర్యలు తీసుకోవాలి.

**- ధ్యాన బోయిన రాజేందర్, మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు, నర్మాల**

## గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా,

# నిష్పక్షపాతంగా నిర్వహించడానికి చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**

స్వయంగా పర్యవేక్షించారు.

**- రెండవ విడత నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు**

రెండవ విడత ఎన్నికలు జరగనున్న ఐదు మండలాలు – తిమ్మాపూర్, శంకరపట్నం, చిగురుమామిడి, గన్నేరువరం, మానకొండూరు – లలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ?నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ గౌష్ ఆలం తెలిపారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా ఈ కేంద్రాల్లోని భద్రతా ఏర్పాట్లను ఆయన పలుచోట్ల తనిఖీ చేశారు.

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన**

ఎన్నికలు సజావుగా సాగేందుకు వీలుగా, సమస్యాత్మక (Trouble spots) పోలింగ్ కేంద్రాలను సీపీ సందర్శించారు. తిమ్మాపూర్ మండలంలోని నుస్తుల్లా పూర్, నల్లగొండ, పర్లపల్లి, మొగిలిపాలెం గ్రామాల్లోనీ చిగురుమామిడి మండలంలోని రేకొండ, సుందరగిరి, బొమ్మనపల్లి గ్రామాల్లోనీ మరియు సైదాపూర్, సోమారం, శంకరపట్నం, తాడికల్ గ్రామాలతో పాటు పలుచోట్ల పోలింగ్ కేంద్రాలను సీపీ పరిశీలించారు. పోలింగ్ రోజు ఈ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించి, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.



**- బైండోవర్ చర్యలు, ప్రజల సహకారం**

ఎన్నికల నియమావళి (Model Code of Conduct) అమల్లోకి వచ్చినందున, శాంతిభద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. ఇందులో భాగంగా, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ విజ్ఞప్తి చేశారు. ఈ పర్యవేక్షణలో రూరల్ ఏసీపీ విజయకుమార్, హుజురాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్లు సదన్ కుమార్ (తిమ్మాపూర్), వెంకట్ (హుజురాబాద్ రూరల్), ఎస్సైలు శ్రీకాంత్ (ఎల్.ఎం.డి), తిరుపతి (సైదాపూర్), సాయికృష్ణ (చిగురుమామిడి) లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సోదరుడి హత్యను ప్రమాదంలా నాటకం

**(మొదటి పేజీ తరువాయి)**

కుట్రలో భాగం చేసి, నవంబర్ 29 రాత్రి రామడుగు శివారులో టిప్పర్‌తో వెంకటేష్‌ను దారుణంగా తొక్కి హత్య చేశాడు. తర్వాత ఘటనను రోడ్డు ప్రమాదంలా చూపేందుకు ప్రయత్నించాడు. అయితే నరేష్ అల్లుడు సాయి, ప్రమాద సమయంలో టిప్పర్ నడిపింది డ్రైవర్ కాదని, నరేష్‌నని కుటుంబ సభ్యులకు చెప్పడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. రామడుగు పోలీసులు స్థల పరిశీలన, సాక్ష్యాల సేకరణ, సాంకేతిక ఆధారాల ద్వారా విచారణను వేగవంతం చేశారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. హత్య కుట్రకు సంబంధించిన వీడియో ఉన్న మొబైల్‌ఫోన్, ఇన్సూరెన్స్ పాలసీలు, పాస్‌బుక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదనలో ఏసీపీ విజయ్‌కుమార్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ఎస్ఐ రాజు సిబ్బందితో కలిసి పని చేశారు. నిందితులపై హత్య కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కరీంనగర్ పోలీసు శాఖ వెల్లడించింది.

# మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక వైద్య కేంద్రం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా వారి కోసం ప్రత్యేక వైద్య కేంద్రం ఏర్పాటు చేసి సేవలు అందిస్తామని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. వారధి సొసైటీ సహకారంతో మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్ల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కార్మికులకు రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు విధిగా పిపిఈ కిట్లను ధరించాలని, ఆరోగ్య జాగ్రత్తలను తప్పక పాటించాలని సూచించారు. ఇప్పటికే మునిసిపల్, పంచాయతీ కార్మికులకు జిల్లా యంత్రాంగం తరఫున ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం కార్మికులతో సహా జవాన్లు ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ వర్కర్లు ఎలక్ట్రిసిటీ కార్మికులతో సహా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న సిబ్బందికి రూ. 30 లక్షల ప్రమాద బీమా చేయించామని వివరించారు. కార్మికుల శ్రేయస్సు కోసం ప్రత్యేక వైద్య కేంద్రా న్ని ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ కేంద్రంలో వైద్యుడు సహా మందులు అందుబాటులో ఉంటాయని, కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఈ సేవలు వినియోగం చుకోవచ్చని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. కార్మికులు వారి కేవైసీ వివరాలు సమర్పించాలని సూచించారు. కార్మికుల కోసం ప్రతి నెలా ఈఎస్ఐ చెల్లిస్తున్నామని, అనారోగ్య రీత్యా సెలవులు అవసరమైన వారు ఈఎస్ఐ ద్వారా జీతాలు పొందవచ్చని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతి కార్మికునికి బీమా, వైద్య సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అనారోగ్యంతో ఉన్న కార్మికులు మెడికల్ ఇన్ వాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కార్మికుల ఏ సమస్య అయినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహియుద్దీన్, వేణుమాధవ్, మెడికల్ ఆఫీసర్ సుమన్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు పాల్గొన్నారు.





**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri. **A.R.RATHI.**
Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.
**VERSUS**

**Opponents: Redda Boina Gopi Gopinath S/o: Venkati & Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/SIR308/2024 | Redda Boina Gopi Gopinath Sin Venkati R/o H.no: 2-7-46/1, Sanjeevaiah Nagar, Tq. Dist: Rajanna Sircilla. | 1. Pappu kiran s/o Sadanandam R/o: H.No. 12-8-86, Shivanagar, Tq, Dist: Rajanna Sircilla. | 13/12/2025 | Rs.37,46,766/- |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd., Nanded State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 13/12/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, 'Sahakarsurya', 2nd Floor, Opp. MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

Seal of Arbitral Tribunal

A.R.RATHI.
**ARBITRATOR**

**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri. **A.R.RATHI.**
Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.
**VERSUS**

**Opponents: Admala Laxma reddy and others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/SIR307/2024 | Admala Laxma reddy s/o Gal reddy R/o H.no:Flat 213, Garadadri Block, 7hills aparts, Nizampet road, Kukatpally, Dist: Hyderabad | 1.Admala Laxma reddy s/o Gal reddy R/o H.no:Flat 213, Garadadri Block, 7hills aparts, Nizampet road, Kukatpally, Dist: Hyderabad | 13/12/2025 | Rs.9,35,070/- |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd., Nanded State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 13/12/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, 'Sahakarsurya', 2nd Floor, Opp. MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence

Seal of Arbitral Tribunal

A.R.RATHI.
**ARBITRATOR**



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 3 డిసెంబర్ 2025



# మద్యం అమ్మకాలపై నియంత్రణ చేపట్టాలి...

**- కామ్రేడ్ సోమిశెట్టి దశరథం**

**సూర్య సిరిసిల్ల టౌన్**




మద్యం అమ్మకాలపై నియంత్రణను విధిస్తూ బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో మూసివేయాలి ఏఐఎఫ్టీయు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వ నడుపుటకు మద్యం టెండర్లు ముందుగానే జరిపి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగించడానికి ప్రయత్నించిందని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉన్న వైన్ షాపులకు అనుబంధంగా పర్మిట్ రూములు నిబంధనలు పాటించకుండా కేవలం ఆదాయం పెంచుకోవడానికి మాత్రమే ప్రయత్నిస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చీప్ లిక్కర్ ను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అధికారంలోకి రాగానే గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులను మూసివేస్తూ మద్యంపై నియంత్రణ కొనసాగిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి రాగానే మద్యంపై వచ్చే ఆదాయం తోనే ప్రభుత్వం నడపాలని చూస్తుందని అన్నారు. మద్యం పర్మిషన్ ఫీజు గత ప్రభుత్వం రెండు లక్షలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం 3 లక్షలకు చేసి ముందుగానే టెండర్లు నిర్వహించి మద్యం వ్యాపారం కొనసాగిస్తున్నారని ఇదే విధానం కొనసాగితే సామాన్యులను పర్మిట్ రూములకే పరిమితం చేస్తూ మద్యానికి బానిసై సామాన్య ప్రజలు ఇల్లు గుల్ల చేసుకుంటూ అప్పుల పాలై అనారోగ్య సమస్యలతో జీవితాలను నాశనం చేసుకుంటున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బెల్టు షాపులను మూసి వేస్తూ, నిబంధనలను అతిక్రమించే మద్యం షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయు న్యూ నాయకులు గుజ్జ దేవదాస్, ఆకేన సత్తయ్య, ద్యానపల్లి ఎలయ్య, రాజేషములు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- రుద్రంగి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నంద్యాడపు అంజయ్య**

**సూర్య రుద్రంగి**



జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రుద్రంగి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నంద్యాడపు అంజయ్య అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో జర్నలిస్టుల మహాధర్నా కరపత్రాలను రుద్రంగి ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి మంగళవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రుద్రంగి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నంద్యాడపు అంజయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్ సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు వంటి పలు డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఎలిగేటి సూర్యకిరణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కూర్మ చెలం సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ సభ్యులు బింగిశెట్టి వెంకటేష్, ఆకుల గంగాధర్, సుడిగేపు పరుశురాం, ఎలిగేటి ప్రదీప్, తుమ్మనపెల్లి శ్రీనివాస్, పోగుల మోహన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**- పిట్టల అఖిల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై రమాకాంత్**

**సూర్య బోయినపల్లి**



30.11.2025 రాత్రి సుమారు 11.30 గంటలకు తండగొండ గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటనపై బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తడగొండ గ్రామానికి చెందిన ఎడపెల్లి అనురాగ్ (22), తన స్నేహితుడు పిట్టల అఖిల్ నడుపుతున్న పల్సర్ బైక్ (TG23 9249)పై బోయినపల్లి నుండి తడగొండ గ్రామంలోకి వస్తుండగా,వ్యవసాయ క్షేత్రం సమీప రోడ్ టర్నింగ్ వద్ద బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొంది. దీనితో అనురాగ్ తీవ్రంగా గాయపడగా, అఖిల్ కు కూడా గాయాలు అయ్యాయి.ఘటన అనంతరం 108 అంబులెన్స్ ద్వారా అనురాగ్‌ను కరీంనగర్ అఖిరా హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ 02.12.2025 ఉదయం 10.08 గంటలకు అనురాగ్ మృతి చెందాడు.మృతుడి తండ్రి ఎడపెల్లి రాజేశం ఫిర్యాదు మేరకు బైక్‌ను నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదానికి కారణమైన పిట్టల అఖిల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

**- ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్**

**సూర్య గంభీరావుపేట**



గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు దాడులు అల్లర్లు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను స్పష్టం చేశారు. ఎన్ని కల పేరుతో గ్రామాల్లో వర్గాలు విభేదాలు సృష్టించడం పూర్తిగా చట్ట విరుద్ధ మని,సామరస్య వాతావరణంలో ఎన్నికలు జరగాలని,ఓటర్లు మద్యం, నగ దు ఉచితల పంపిణీ లాంటి ప్రలోభాలకులోను కాకూడదని ఇటువంటి పంపిణీకి ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేస్తా

**- సర్పంచ్ అభ్యర్థి గంగం స్వరూపారాణి**

**సూర్య రుద్రంగి**

నన్ను ఆదరించి ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని రంగాల్లో అభి వృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగ స్వరూపా రాణి అన్నారు. మంగళవారం రుద్రంగిలోని 6వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దెగవత్ తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో నిస్వార్థంగా పని చేసేందుకు ముందుకు వస్తున్నామన్నారు. గతంలో బీఆర్ఎస్ చేసిన అభివృ ద్ధిని దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గంగం స్వరూప రాణికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ దేగావత్ సరిత, నాయకులు గంగం మహేష్, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, నాగులపల్లి రవి, కోడగంటి శ్యామ్, దయ్యాల నారాయణ, సింగా రపు గంగారెడ్డి, సింగారపు గంగాధర్, గాజె నరేష్, నర్సయ్య, మణిదీప్లతో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- సర్పంచ్ అభ్యర్థి గండి నారాయణ**

**సూర్య రుద్రంగి**



అధికార పార్టీ కాంగ్రెస్ తోని గ్రామాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గండినారాయణ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గండి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని ఆదరించి నాకు ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి దాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామ సమస్యలతో పాటు యువకులకు ఉపాధి, రైతులు సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం చొరవతో పరిష్కరించేందుకు ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగానర్సయ్య, కొమిరె శంకర్, దయ్యాల శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవం ఇక లాంచనమే

**సూర్య తంగళ్లపల్లి**





తంగళ్ళపల్లి మండలం వేణుగోపాల్ పూర్,బాల మల్లు పల్లె గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ స్థానానికి,వార్డు సభ్యుల స్థానాలకు కూడా ఒకటే నామినేషన్ వచ్చాయి. వేణుగోపాల్ పూర్ గ్రామ సర్పంచ్ స్థానానికి జూపల్లి రమాదేవి భర్త మల్లారావు,బాలమల్లు పల్లె గ్రామ సర్పంచ్ స్థానానికి యాద ఎల్లయ్య నామినేషన్లు వేశారు. ఈ గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఇక అధికారికంగా ప్రకటించడమే తరువాయి.

## స్థానిక ఎన్నికలపై ప్రజలకు అవగాహన

**- ఎస్సై రమాకాంత్**

**సూర్య బోయినిపల్లి**




మండలం దేశాయిపల్లి,వర్ధవెలి, గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలపై అవగాహన కల్పిస్తూ జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మండల ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్సై రమాకాంత్, పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ప్రజలకు పలు సూచనలు జారీ చేసారు. స్వేచ్ఛా, నిష్పక్షపాత, ఎన్నికలు జరగాలంటే ప్రతి ఓటరు బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్టం,శాంతి, పరిరక్షణకు ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని ఎస్సై పేర్కొన్నారు. రాజకీయ కారణాలతో వివాదాలు, గుంపుల ఘర్షణలు సృష్టించే ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు. సామరస్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. అక్రమ ప్రయోజనాల కోసం డబ్బు, మద్యం, బహుమతులు, స్వీకరించడం నేరమని, ఇలాంటి చర్యల్లో పాల్గొనే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా తప్పుడు ప్రచారం, పుకార్లు, వ్యాప్తి చేయడం కూడా శాంతి భద్రతలకు ప్రమాదకరమని హెచ్చరించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని అనుమానాస్పద కదలికలు, బెదిరింపులు, అక్రమ రవాణా, లేదా బహుమతుల, పంపిణీ కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై రమాకాంత్, పేర్కొన్నారు.

### ప్రజల భాగస్వామ్యంతో

# జగిత్యాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి

### - 2.5 కోట్లతో వాటర్ ట్యాంక్ నిర్మాణం - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

ప్రజలందరి సంపూర్ణ సహకారంతో జగిత్యాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ 14వ వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శంకులపల్లి పోచమ్మ వాడ రైతు వృత్తి ఆధారిత ప్రాంతాలని, జగిత్యాల పట్టణం నలువైపులా మార్కెట్ లను అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా మున్సిపల్ నిబంధనలు ప్లాట్ యాజమాన్యం,భూ యాజమాన్యం తప్పని సరిగా పాటించాలన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి 62 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందనీ రాష్ట్రం లోనే అత్యధిక నిధులు జగి



త్యాలకు మంజూరయ్యాయన్నారు. గతంలో జగిత్యాల పట్టణ శంకుల పల్లి విజయపురి రైల్వే జోన్ గా ఉందని, ఇంటి నిర్మాణాలకు అనుమతి రాదని,తాను జోన్ల మార్పు చేయటం ద్వారా చట్టబద్ధ ఇంటి అనుమతులు వస్తున్నాయి అని అన్నారు. గత నాయకులు జోన్ల మార్పు చేయక పోవడం వల్లనే ఇష్టా రీతిన ఇంటి నిర్మాణాలు జరిగాయని అన్నారు. లేఅవుట్ ప్రకారం నిర్మాణాలకు ప్రజలు స్వచ్ఛందంగా ఆలోచన చేయాలని కోరారు. ప్రతి వార్డులో రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎస్ కె ఎన్ ఆర్ కళాశాల పరిసర ప్రాంతాల్లో నీటి కొరత పరిష్కారానికి కలశాల ఆవరణలో 2 కోట్ల 50 లక్షలతో 15 లక్షల సామర్థ్యం తో వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువల జ్యోతిలక్ష్మణ్, తాజా మాజీ కౌన్సిలర్‌లు కూతురు పద్మ, బద్దం జగన్ మోహన్ రెడ్డి, కూతురు రాజేష్, కోరే గంగమల్లు, పిట్ట ధర్మరాజు, పంబాల రాము, తిరుమలయ్య, గంగన్న, లింగారెడ్డి, చెట్పల్లి సుధాకర్, కూతురు శేఖర్, దుమాల రాజ్ కుమార్, డి ఈ ఆనంద్, ఎ ఈ అనిల్, పట్టణ, వార్డు ముఖ్య నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ప్రచారం ప్రారంభించిన సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థిని సుస్మిత

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలోఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కల్లూరు సర్పంచ్ అభ్యర్థిని సంకె సుస్మిత రాకేష్. బీసీ మహిళ పద్మశాలి కులానికి చెందిన సుస్మిత భర్త మాజీ ఉపసర్పంచ్ రాకేష్ కళ్ళు స్థానాన్ని బీసీ మహిళ కేటాయించడంతో ఉపసర్పంచ్ రాకేష్ తన భార్య సుస్మితను బిఆర్ఎస్ అభ్యర్థిగా పరలోక దించారు. విద్యావంతురాలు కావడం విశేషం. కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల నాగార మ్రోగిన అనంతరం కల్లూరు సర్పంచ్ అభ్యర్థినిగా, బిసి మహిళకు కేటాయింపు జరిగింది. ఇందులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలికిన టువంటి సంకె సుస్మిత రోజు గ్రామంలోని పలువులలో ప్రచారం ప్రారంభించారు. వార్డులలో తిరుగుతూ ఓటును అభ్యర్థించడం జరిగింది. డిగ్రీ వరకు చదువుకున్న సంకె సుస్మిత మొట్టమొదటిసారి ఎన్నికల బరిలో ఉన్నట్టు తమను ఆశీర్వదించాలని వార్డు సభ్యుల అభ్యర్థులతో పాటు కలిసి గ్రామంలో కలసి పోచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిహెచ్ జగన్ రావు, శైలజ, వి రమేష్, గంగాధర్, సంకె రాకేష్, అందే జలంధర్, జీవన, కల్పన, లావణ్య, లలిత, లక్ష్మణ్, రాజేశ్వరి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు అని. మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య తెలియజేశారు. ఒకటో వార్డు అభ్యర్థి అందె జీవన, మూడవ వార్డు చిట్టిని శైలజ రావు, నాలుగో వార్డ్ సంకె లావణ్య, ఐదవ వార్డ్ జంగా సురేష్ రాజ్, ఆరో వార్డు సంఖ్య రాకేష్ ఏడో వార్డ్ చిట్టినేని జగన్ మోహన్ రావు, ఎనిమిదవ వార్డు జంగా ఉమారాణి, వాట్సప్‌లు కూడా ప్రచారం నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**సూర్య ధర్మపురి**



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తీగలధర్మారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ పందిరి అశోక్, గూళ్ళ గంగన్న, మహ్మద్ సంషుద్దీన్, రషీద్, పలువురు నాయకులు మంత్రి సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రితో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి అందరూ కలసికట్టుగా పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగం నర్సింహులు, పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, సింహారాజు ప్రసాద్, మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్, గంధం గంగన్న, జంగిలి రవీందర్, దాసరి పురుషోత్తం, అంకుష్, చాంద్ పాషా, సల్లూరి రాజేష్ పాల్గొన్నారు.

## పైడిమడుగులో బిజెపి ఎన్నికల ప్రచారం ప్రారంభం

**సూర్య కోరుట్ల రూరల్**

మండలం పైడిమడుగు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో బాగంగా సర్పంచ్ అభ్యర్థి బదుగు భూమేష్‌కు మద్దతుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి,చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూల మాల వేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## బీసీ ఎస్సి ఎస్టీ జాక్ జగిత్యాల పట్టణం ఉపాధ్యక్షునిగా చేని అనిల్ పూసల

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణం బీసీ ఎస్సి ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) ఉపాధ్యక్షునిగా చేని అనిల్ పూసలను జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్ నియమించారు. అనంతరం మానాల కిషన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా బీసీ,ఎస్సి,ఎస్టీ వర్గాలు అందరు కలిసినప్పుడే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని తెలియజేశారు. అనిల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవుని ఇచ్చినందుకు అందరిని కలుపుకోనిపోతు బీసీ ఎస్సి ఎస్టీ జాక్ ను ఉదృతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పడాల శ్రీనివాస్, కార్యదర్శి సల్లూరి రాజు గౌడ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, సాగర్ గౌడ్ పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య కోరుట్ల రూరల్**



గుంటు పెరుమాళ్ళు, వెంకటేశ్వర స్వామి కట్టకింద జాతరలో భాగంగా స్వామివారి కళ్యాణం వైభోగగా అర్చకులు నిర్వహించారు. కళ్యాణంలో భక్తులు కళ్యాణ దాత లుగా పాల్గొన్నారు. వెంకటేశ్వర కళ్యాణం ఈరోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మంలో కోరుట్ల వెంకటేశ్వర కమిటీ సభ్యులు,ఎకినీపూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయ పూజారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మాట్లాడుతూ శుక్రవారం రోజున జాతర మహోత్సవం రథం ఊరేగింపు కార్యక్రమం జాతర మహోత్సవ జరుగుతాయని, కార్యక్రమంలో కోరుట్ల గ్రామ ప్రజలు, ఎకినీపూర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వ హణ కమిటీ సభ్యులు తెలిపారు.

## నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జనరల్ అబ్జర్వర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా జనరల్ అబ్జర్వర్ జి.రమేష్ గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలనలో భాగంగా రెండవ విడత నామినేషన్‌ల స్వీకరణ జరుగుతున్న జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం, చల్‌గల్ కేంద్రాలను మంగళవారం రోజున తనిఖీ చేశారు. అక్కడ నామినేషన్‌ల ప్రక్రియ తీరును ఆన్లైన్ డేటా ఎంట్రీనీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ప్రక్రియను వేగవంతంగా జరుగుతున్నందుకు ఎంపిడివోను ఆ కేంద్రాల ఆర్వోలు, పంచాయతీ సెక్రెటరీలు డేటా ఎంట్రీ ఆపరేటర్‌లను అభినందించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా అధికారులందరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ఎంపిడివో ఎన్.రమాదేవి, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

## రేపు పొలాసలో లక్ష్మీ సరస్వతీ హావనం

**సూర్య జగిత్యాల రూరల్**



ఈ నెల 4 గురువారం పౌర్ణమి సందర్బంగా జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని లలితమాత ఆలయంలో శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మీ సరస్వతీ హావన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు. లలితామాత ఆలయంలో ప్రతి ఫౌర్ణమి రోజున హెూమం, యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంగళవారం స్వరూప తెలిపారు. శ్రీ నంబీ వేణుగోపాలాచార్య కౌశిక మంగళశాషణంలతో హావన కార్యక్రమాన్ని తీగుళ్ల విష్ణు శర్మ నిర్వహిస్తారని స్వరూప వివరించారు. గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే హెూమంలో భక్తులు పాల్గొనాలని స్వరూప సూచించారు.

## జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

**- సాయి జీనియస్ హైస్కూల్**

**సూర్య కోరుట్ల టౌన్**




కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్‌లో ప్రతి సంవత్సరం డిసెంబర్ 2న నిర్వహించే జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం ఈ సంవత్సరం కూడా సార్థకంగా జరిగింది. 1994లో జరిగిన భోపాల్ గ్యాస్ విపత్తులో ప్రాణాలు కోల్పోయిన నిరపరాధులకు అంకితం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ పారిశ్రామిక విపత్తులు, మానవ నిర్లక్ష్యం వల్ల ఏర్పడే కాలుష్యం, పర్యావరణంపై వాటి తీవ్రమైన ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గాలి, నీరు, నేల వంటి వివిధ రకాల కాలుష్యాలను నియంత్రించాల్సిన అవసరం,ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాల్సిన బాధ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కాలుష్య నియంత్రణపై వ్యాసరచన పోటీ నిర్వహించగా, విజేతలకు స్కూల్ యాజమాన్యం బహుమతులను అందజేసింది. ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 3 డిసెంబర్ 2025



## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్'

### - ఆలోచించండి... చెక్ చేసుకోండి... సురక్షితంగా ఉండండి...

### - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని**



సైబర్ నేరాలపై ప్రజలను మరింత అప్రమత్తం చేసేందుకు ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్ కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఇక్కడి కమిషనర్ కార్యాలయంలో ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు, ప్రజల్లో అవగాహన పెంపుదలకు లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్ పేరుతో 6 వారాల రాష్ట్రవ్యాప్త సైబర్ భద్రత ప్రచార కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా రామగుండం కమీషనరేట్ లోని పోలీస్ అధికారులు తమ పరిధిలోని విద్యార్థులు మంగళవారం మధ్యాహ్నం జూమ్ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పోస్టర్ ను సీపీ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఆరు వారాలపాటు సైబర్సారథిఏ1930, స్కామ్ సే బచో, పైసా పైలం, హర్ స్క్రీన్ సురక్షిత్, మెరా లాగిన్ మేరారూల్, మహిళారక్షణ పిల్లల సంరక్షణ, 1930 హెల్ప్‌లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్ ప్రాముఖ్యత, ఏఐ ఆధారిత నివేదన వేగవంతం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సైబర్ మోసాల నివారణకు సమయానికి ఫిర్యాదు చేయడం, అవగాహనతో వ్యవహరించడం అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు సంబంధించిన పోస్టర్లు, ఆడియో క్లిప్‌లు, జింగిల్స్, ఇతర అవగాహన అంశాలు ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్లు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్‌లు, పోలీస్ స్టేషన్లు, వ్యాపార స్థలాలు, ఇతర ముఖ్యమైన ప్రజా సంబందింత ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు వినియోగించే వారు వారికి వచ్చే మెసేజ్ లను జాగ్రత్తగా పరిశీలించాలని, వాటిలో నిజం ఎంత అనే విషయం కూడా గమనించాలని, ఆలోచించి, చెక్ చేసుకొని ఎటువంటి మోసాలకు గురికాకుండా సురక్షితంగా ఉండాలని సిపి కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,సిసిపిఎస్ ఏసీపీ రంగా రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్.శ్రీనివాస్,సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిసిపిఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, ఆర్ఎస్ఐ మారుతీ, ఎన్ సిసి, ఎన్ఎస్-ఎస్ క్యాండేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక మూడో విడత పంచాయతీ ఎన్నికల సందడి...

### - నేటి నుంచి నామినేషన్లు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలంలోని గ్రామాల్లో కూడా పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది.మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు మంగళవారం తో ప్రారంభం కానున్నాయి. నామినేషన్ల గడువు డిసెంబర్ 5,స్క్రూటీని 6న సాయంత్రం ఐదు తర్వాత చెల్లుబాటు అయ్యే నామినేషన్ల అభ్యర్థుల జాబితా రూపొందిస్తారు.సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థి నామినేషన్ స్థిరస్కరణ గురైన పక్షంలో సదరు అభ్యర్థి సంబంధిత రెవెన్యూ డివిజనల్,సబ్ కలెక్టరు వద్ద రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై అప్పిలు చేసుకోవచ్చు. ఉపసంహారణ గడువు డిసెంబర్ 9 వరకు ఉంటుంది. ఆ తర్వాత పోటీలో ఉన్న సర్పంచ్ వార్డుల అభ్యర్థుల జాబి తాను ప్రచురిస్తారు.



**- నామినేషన్ వేసే కేంద్రాలు గ్రామాల వారిగా...**

అప్పన్నపేట గ్రామపంచాయతీ భవనంలో అప్పన్నపేట అభ్యర్థులు, భోజన్నపేట, చీకురాయి గ్రామాల అభ్యర్థులు చీకురాయి రైతు వేదికలో బొంపల్లి కనగర్తి, కాపులపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు రాంపల్లి, గ్రామపంచాయతీ భవనంలో గౌరెడ్డి పేట, హనుమంతుని పేట, ముత్తారం గ్రామాలకు చెందిన అభ్యర్థులు ముత్తారం గ్రామ పంచాయతీ భవనంలో, కొత్తపల్లి మూలసాల గ్రామాలకు చెందిన అభ్యర్థులు కొత్తపల్లి రైతు వేదికలో, మారేడుగొండ, గుర్రంపల్లి, రాంపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు రాంపల్లి రైతు వేదికలో, పెద్దకల్వల, పెద్దబొంకూరు, నిమ్మనపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు పెద్ద కలువల గ్రామ పంచాయతీ భవనంలో, రాఘవపూర్, అందుగులపల్లె గ్రామాలకు చెందిన అభ్యర్థులు రాఘవపూర్ రైతు వేదికలో, రాగినేడు, కుర్మపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు బ్రాహ్మణపల్లి రైతు వేదికలో, సబితం రంగాపూర్, దేవునిపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు రంగాపూర్ గ్రామపంచాయతీ భవనంలో, తురకల మద్దికుంట, నిట్టూరు గ్రామాలకు చెందిన అభ్యర్థులు తురకల మద్దికుంట గ్రామపంచాయతీ భవనంలో నామినేషన్లు వేసేందుకు కేంద్రాలుగా కేటాయించారు.

## మున్సిపల్ కార్మికుల భద్రతకు బీమా పాలసీలు

**సూర్య-సుల్తానాబాద్**



మున్సిపల్ కార్మికులకు వివిధ ప్రభుత్వ బీమా పాలసీల ద్వారా భద్రత కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ టీ. రమేష్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వం ఇండియ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా అందించే వివిధ పాలసీలపై కార్మికులకు పెద్దపల్లి పోస్టల్ బ్రాంచ్ మేనేజర్ పి మోహన్ సాయి తో కలిసి అవగాహన కల్పించారు. ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా మూడు స్కీములను కల్పించిందని 549 రూపాయలతో పాలసీ ద్వారా పది లక్షలు ప్రమాద బీమా సౌకర్యం. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన ద్వారా 436 రూపాయలు చెల్లిస్తే ఏలాంటి మృతి చెందిన రెండు లక్షల రూపాయలు భీమా అందుతుందని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా 20 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షలు వర్తిస్తాయని పేర్కొన్నారు. కార్మికులకు 549 రూపాయల పాలసీని మున్సిపల్ చెల్లిస్తుందని కార్మికులు 460 రూపాయలు చెల్లించి ఇతర పాలసీలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అలీముద్దీన్, ఏఈ రాజ్ కుమార్, సిబ్బంది, కార్మికులు పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సర్వే విభాగంలో పదోన్నతి పరిక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న అర్హత గల 8 మంది అంతర్గత ఉద్యోగులకు యంవిటిసి నందు అసిస్టెంట్ చైన్ మెన్, చైన్ మెన్, హెడ్ చైన్ మెన్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలు ఎస్ఒటు జియం రాముడు,డిజియం సర్వే ఉజ్వ ల్ బందోఫాధ్యాయ,సర్వే ఆఫీసర్ రవిందర్, యంవిటిసి మేనేజర్ సురేష్ బాబు, డివైపియం వంశీధర్ నిర్వహించగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీప్ మహ్మద్ ఆధ్వ ర్యంలో, జూనియర్ ఇన్స్పెక్టర్ పిపి రాజయ్య, షిఫ్ట్ జమేదార్ రాంచంద్రం, ఇంటలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలి పరీక్ష సెంటర్‌ను తనిఖీ చేశారు.

## వార్త రిపోర్టర్‌ను పరామర్శించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

**సూర్య, ఓదెల**

ఓదెల వార్త పత్రిక రిపోర్టర్ చెరుకు శంకరయ్య కుమారుడు చెరుకు గణేష్ ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకొని వార్త పత్రిక రిపోర్టర్ శంకరయ్యను పరామర్శించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట సత్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా మృతి చెందిన గణేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శంకర్‌కు మనోధైర్యాన్ని కల్పించారు.మనో ధైర్యంతో ఉండా లని శంకరయ్యకు భరోసా కల్పించారు. గుండేటి ఐలయ్య యాదవ్‌తో పాటు కోట సత్యనారాయణ రెడ్డి, చెరుకు మహేష్, వీరితోపాటు మృతుని క్లాస్‌మెంట్స్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 5న మెగా జాబ్ మేళా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో డిసెంబర్ 5న మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ రీజనల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 5న సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు.జాబ్ మేళా కార్యక్రమానికి ఐటి, ఐటియేతర 15 కంపెనీలు హాజరవుతాయని, డిగ్రీ, బీటెక్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఐటిఐ డిప్లమా కోర్సులు చేసిన నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరు కావాలని అన్నారు. అభ్యర్థులకు వయోపరిమితి 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ఆసక్తిగల నిరుద్యోగ యువత డిసెంబర్ 5న నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమానికి 3 నుంచి 4 సెట్ల తమ రెస్యూమ్ కాపీలతో హాజరు కావాలని పేర్కొన్నారు.

## సుల్తానాబాద్ తహశీల్దార్‌గా సిరిపురం గిరి

**సూర్య-సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మండల ఇంచార్జి తహశీల్దార్‌గా సిరిపురం గిరి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ప్రజలకు పారదర్శక, వేగవంతమైన సేవలను అందించేందుకు కృషి చేస్తానని సిరిపురం గిరి అన్నారు. మండలంలోని అన్ని రెవెన్యూ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదికలో అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ, ఎంపీడీవో శ్రీనివాస్ మంగళవారం ఆర్వో, ఏఆర్వో, పంచాయతీ కార్యదర్శులకు నామినేషన్ స్వీక రణ, ఎలక్షన్ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చూడాలని అన్నారు. నామినేషన్ సమయంలో సరైన ధ్రువపత్రాలు సరిచూసి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శరత్ బాబు, సూపరిండెంట్ రవికుమార్ తదితరులు ఉన్నారు.

## ఆర్చరీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మట్ట రమేష్, మచ్చ సహస్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కరీంనగర్ సీనియర్ ఉమ్మడి జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో మట్ట రమేష్, మచ్చ సహస్ర ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కోచ్ రవి, ఉమ్మడి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 07 తేదీన కొల్లాపూర్ లో జరిగే సీనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొంటారని తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం నాయకుల ముందస్తు అరెస్టు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ డిసిసి కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసనకు వెళ్లిన బీసీ సంక్షేమ సంఘం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు, జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి.ఎస్. ఆనంద్, మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషలక్ష్మి, జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి తదితరులను సీఐ సృజన్ రెడ్డి అదుపులోకి తీసుకుని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రేపు హుస్నాబాద్ సీఎం కార్యక్రమాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. కామారెడ్డిలో ప్రకటించిన 42% బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సీఎం సభలో స్పష్టంగా ప్రకటించాల్సిందేనన్నారు. త్వరలో బీసీల కార్యాచరణ ప్రణాళిక విడుదల చేస్తామని, డిసెంబర్ 8, 9న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నా, పార్లమెంట్ ముట్టడికి పెద్ద ఎత్తున తరలి వెళతామని తెలిపారు.

# వ్యక్తిగత సమాచారం సోషల్ మీడియా ద్వారా పంచుకోవద్దు

## - సైబర్ క్రైమ్ నివారణకు “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్”అవగాహన కార్యక్రమం

## - జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్‌పై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రారంభించిన “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్” కార్యక్రమం పోస్టర్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర డి.జి.పి శివధర్ రెడ్డి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని టిజిఐసిసి ఆడిటోరియమ్ నుండి వర్చువల్‌గా ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. “సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పని సరి అని




డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి అని అనుమానాస్పద లింకులు, ఓటిపిలు, బ్యాంక్ వివరాలు పంచుకోవద్దన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచారం, ఫోటోలను ఇతరులతో పంచుకోకూడదు అని సూచించారు. ప్రస్తుత కాలంలో వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి అని ఏదైనా మోసం జరిగిన వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు తమ ఇంట్లో వాళ్ళకు అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలని అన్నారు.సైబర్ మోసాల నివారణకు తయారు చేసిన పోస్టర్లు, అవగాహన వీడియోలు, ఆడియో క్లిప్‌లు ఇతర విజువల్-ఇన్ఫర్మేషన్ మెటీరియల్‌ను డిజిపి అధికారికంగా విడుదల చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.ఈ యొక్క సమావేశంలో సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్,సైబర్ క్రైమ్ ఎస్.ఐలు కృష్ణ, దినేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

## - ఎంపిడివో మెరుగు శ్రీధర్

**సూర్య, వీణవంక**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా 3వ తేది బుధవారం నుండి వీణవంక మండల కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని ఎంపిడివో మెరుగు శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీణవంక మండలంలో 26 గ్రామాలను 7 క్లస్టర్లుగా విభజించినట్లు, ఒక్కొక్క క్లస్టర్ కు రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు అన్నారు. వీరు 3వ తేది నుండి క్లస్టర్ కేంద్రాలలో నామినేషన్లను స్వీకరిస్తారని అన్నారు. చల్లూరు క్లస్టర్ లో చల్లూరు, ఇప్పలపల్లి, మామిడాలపల్లి, ఎలబాక గ్రామాలు, ఘన్ముకుల క్లస్టర్‌లో ఘన్ముకుల, కిష్టంపేట, గంగారం,



బొంతుపల్లి గ్రామాలు, హిమ్మత్ నగర్ క్లస్టర్‌లో హిమాయత్ నగర్, కొండపాక, కల్లుపల్లె, శ్రీరాముల పేట గ్రామాలు, కోర్కల్ క్లస్టర్‌లో కోర్కల్, నరసింహుల పల్లె, దేశాయిపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాలు, రెడ్డిపల్లి క్లస్టర్‌లో రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, మల్లన్న పల్లె గ్రామాలు, వల్భాపూర్ క్లస్టర్ లో వల్భాపూర్ నర్సింగాపూర్, కనపర్తి, వీణవంక క్లస్టర్ లో వీణవంక, రామకృష్ణాపూర్, లక్ష్మక్కపల్లి గ్రామాలు ఉన్నాయని అన్నారు. ఆయా గ్రామాల ప్రజలు తమ నామినేషన్లను క్లస్టర్ లోనే వేయాలని కోరారు. క్లస్టర్ అధికారులకు ఎన్నికల సంఘం రూపొందించిన నియమాలు పాటించాలని, వాటి ప్రకారమే నామినేషన్లు స్వీకరణ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**సూర్య జమ్మికుంట**

గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ ఎర్రజెండాకు ఎన్నికల్లో మద్దతుగా నిలవాలన్నారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందన్నారు. పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి అత్యధిక స్థానాల్లో గెలిపించాలన్నారు.

**- మానేరు చెక్ డాం ఘటనపై జ్యూడిషియల్ విచారణ చేయాలి**

పది రోజుల క్రితం తనుగుల గ్రామ సమీపంలోని మానేరు వాగు పై నిర్మించిన చెక్ డాం ధ్వంస



మైన ఘటనపై జ్యుడీషియల్ విచారణ చేయాలని డిమాండ్ చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మానేరు వాగులో 24 కోట్లతో చెక్ డ్యామును నిర్మించారని, రాత్రికి రాత్రి చెక్ డాం ఎలా కృంగిపోయిందో విచారణ చేపట్టి దోషులను బహిర్గతం చేసి, కఠినంగా శిక్షించాలి అన్నారు. రైతులకు మత్స్యకారుల ఉపాధికి ఎంతగానో ఉపయోగపడే ఈ చెక్ డాం ధ్వంసం కావడంతో నీళ్లు లేక తమ భూముల్లో పంటలు పండే పరిస్థితులు ఉండవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.చెక్ డాం ధ్వంసంపై అధికార,ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకోవడం కాకుండా రైతుల పక్షాన నిలబడాలన్నారు.ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్రమైన లోతైన దర్యాప్తు జరపాలన్నారు. తమ వ్యాపారానికి అడ్డుగా ఉందని చెక్ డాంను కూల్చివేశారా లేక నాసిరకం పనులతో నిర్మించడం మూలంగా కూలిందా అనే విషయాలు పూర్తిస్థాయిలో విచారణ చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. విచారణను వేగవంతం చేసి ఘటనకు బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, బైరం సమ్మయ్య, కుసుమ రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ ఫెయిర్‌లో కోట పబ్లిక్ స్కూల్ విద్యార్థికి ప్రథమ బహుమతి

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో కోట పబ్లిక్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి కొమ్ము జోయల్ “నీటి సంరక్షణ-నది శుద్ధీకరణ” ప్రాజెక్టుతో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యాడు. ఈ సందర్భంగా కోట విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ డి.అంజిరెడ్డి జోయల్‌ను అభినందిస్తూ విద్యార్థుల శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో సంస్థ ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. నదుల కాలుష్య నివారణ, నీటి సంరక్షణపై స్పష్టమైన అవగాహన కలిగించే విధంగా రూపొందించిన జోయల్ ప్రాజెక్టు న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో పీసీసీ కార్యవర్గ సమావేశం

**సూర్య కరీంనగర్**



హైదరాబాద్ గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పీసీసీ కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నత్రాజన్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేస్తూ నియామకపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ అర్బన్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ అంజన్ కుమార్, సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీను, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్యతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి

## - టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ

**సూర్య కరీంనగర్**



ఫీడింగ్ మదర్స్, గర్భిణీలు, వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న, రిటైర్మెంట్ దగ్గర ఉన్న వారికి, వికలాంగ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు నుంచి మినహాయించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్ బూత్ ల వద్ద ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగ ఉపాధ్యాయుల సిబ్బందికి మెరుగైన సౌకర్యాలు అందించాలని కోరారు. కొన్ని బూత్‌ల వద్ద కరెంట్‌తో, నీరు సమయానికి దొరకక, కాల కృత్యాలు తీర్చుకొనుటకు గతంలో ఇబ్బందులు ఎదురు అయ్యాయని ఈ సారి అలాకాకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. పోలింగ్ సిబ్బందికి రెమ్యునరేషన్ అన్ని చోట్లా ఒకేలా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# “భరత్ గౌరవ్” అవార్డు పొందిన కలెక్టర్‌కు సన్మానం

**సూర్య కరీంనగర్**



హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేళా సత్పతికి ప్రజాసేవ పరిపాలనలో విశిష్ట కృషిని గుర్తిస్తూ భరత్ గౌరవ్ అవార్డు”ను జిష్ణు దేవ్ వర్మ మరియు చిన్నజీయర్ స్వామి అందజేశారు. అనంతరం టీఎన్జీవోల సంఘం శాలువా కప్పి ఘన సన్మానం చేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం, అనాథలకు సహాయం, “ఆరోగ్య మహిళ”, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు, సైన్ లాంగ్వేజ్ నేర్చుకుని దివ్యాంగ విద్యార్థులకు సేవ, ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచే చర్యలు వంటి పమేళా సత్పతి సేవలు జిల్లాకు గర్వకారణమన్నారు. ఆమె మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలంటూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోలు నాయకులు, ఉద్యోగుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో రోడ్డు ప్రమాదం

## - పలువురికి గాయాలు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్-హైదరాబాద్ స్టేట్ హైవేలో తిమ్మాపూర్ మండలం ఇందిరా నగర్ వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో పలువురు గాయపడ్డారు. బెజ్జంకి ఫ్లయింగ్ స్క్వాడ్ డ్యూటీకి వెళ్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కాలికోట సంతోష్ కుమార్, టైపిస్ట్ తోడేలు రమేష్, హెడ్ కానిస్టేబుల్ తడగొండ కనుకయ్య ప్రయాణిస్తున్న కారు మరోవైపు హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు వస్తున్న కారులో కట్టరంపూర్ నివాసి పెండ్యాల కిషన్ రెడ్డి, ఆయన భార్య విజయ, కోడలు దివ్యతోపాటు ఆమె ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ప్రమాదంలో రెండు వాహనాలు దెబ్బతినగా, గాయపడిన వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం...!

## - ఇసుక లారీల రాకపోకల పై మామిడాలపల్లిలో రాస్తారోకో

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని చల్లూరు మానేరు నది ఇసుక రీచ్ నుంచి మామిడాలపల్లి వరకు రోడ్డుపై ఇసుక లారీల వల్ల ఏర్పడుతున్న దుమ్ము, ధూళి కారణంగా తాము అనారోగ్యాల పాలవుతున్నామని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై కాంట్రాక్టర్‌కు ఎన్నిసార్లు తెలిపినా రోడ్డుపై నీరు చల్లడం లేదని నిరసనగా లారీలను అడ్డుకున్నారు. చల్లూరు ఇసుక రీచ్ ఇటీవల ప్రారం భమైన తర్వాత రోజూ వందలాది లారీలు వస్తున్నాయి. సుమారు 200కు పైగా లారీలు మూడు కిలోమీటర్ల మేర రోడ్డుపై నిలిచి పోతుండటంతో, నిత్యం జమ్మికుంట నుంచి కరీంనగర్ వెళ్లే ఇతర వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై దుమ్ము, ధూళి ఎక్కువగా ఉండటం వలన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో, గతంలో అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో ప్రజలు లారీలను అడ్డుకుని, ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని, దుమ్ము సమస్యను పరిష్కరించి, లారీల రాకపోకలపై తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ జూడో ఛాంపియన్ షిప్ పోటీలలో పారమిత విద్యార్థి ప్రతిభ

**సూర్య కరీంనగర్**



నవంబర్ 29 నుండి 30 వరకు హైద్రాబాద్ జిల్లాలో తెలంగాణ జూడో అసోసియేషన్ ఆద్వర్యంలో జరిగిన 10వ సీనియర్స్ రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్ షిప్ పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఎ. అభినవ్ సాయి 73 కె.జి కేటగిరి విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించాడని పాఠశాల డైరెక్టర్ కె.హన్మంతరావు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎ.అభినవ్ సాయిని పాఠశాల చైర్మన్ డా. ఈ.ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్త రబీంద్రపాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు గోలి సుధాకర్, సరిగొమ్ముల రాజు పాల్గొన్నారు.

## మన్నెంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా సుధగోని శారద లక్ష్మీనారాయణ గౌడ్ నామినేషన్

**సూర్య తిమ్మాపూర్**




తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ పదవికి సుధ గోని శారద లక్ష్మీనారాయణ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. గతంలో తిమ్మాపూర్ మండలం ఎంపీపీగా, పోరండ్ల సింగిల్ విండో చైర్మన్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన అనుభ వంతో, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సంకల్పించినట్లు తెలిపారు.

## ఇన్స్పైర్ రాష్ట్ర స్థాయికి ఎంపికైన భగవతి పాఠశాల విద్యార్థి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ భగవతి పాఠశాల విద్యార్థి పి. సుశీల్ కుమార్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అతని "మల్టీఫంక్షనల్ అగ్రికల్చరల్ మెషీన్" ప్రాజెక్టు నిపుణుల ప్రశంసలు పొందింది. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహిస్తున్న భగవతి స్కూల్ తరపున చైర్పర్సన్ బి.రమణరావు, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సుశీల్‌ను అభినందించారు.

## కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం సక్సెస్

**సూర్య, హుజూరాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా హాస్పి టల్‌లో మంగళవారం పురుషుల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ (ఎన్. ఎస్.వి) శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా 28 మంది పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, డాక్టర్ జరీనా, హెల్త్ అసిస్టెంట్ సత్యం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**- రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ టౌన్**



హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో,నేను తప్పక ఓటు వేస్తాను, మీరు కూడ ఓటు వేయండి, కాని (డబ్బుకు ప్రలోబపడి కాదు) మీ ఓటే ఒక ప్రశ్నించే గొంతుగా కావాలి! అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్‌ను కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది అని దానిని ప్రతి ఒక్క ఓటర్ వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నీతి నిజాయితీగల నాయకు డిని ఎన్నుకోవాలని తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థా పకులు ధనపురి సాగర్,ఉపాధ్యాక్షులు కొండకింది వేణు గోపాల్ శర్మ, కోశాధికారి తోడుపునూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం

**- ఎస్ఐ ఆవుల తిరుపతి**

**సూర్య, వీణవంక**



స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేశామని ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 24 గంటలు పోలీస్ యంత్రాంగం నిఘా నేత్రంలో పని చేస్తున్నదని తెలిపారు. అందుచేత ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలను పాటించాలని ఎస్ఐ కోరారు. సౌండ్ సిస్టం, ర్యాలీలు అనుమతి లేకుండా చేయరాదని ఆయన తెలిపారు. నామినేషన్లు వేసేప్పుడు ఏ వ్యక్తి అయినా ఇద్దరికి మించి ఎక్కువ ఉండకూడదని, అలాగే మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నామినేషన్ వేసే క్లస్టర్ వద్దకు తీసుకురావద్దని తెలిపారు. కావున మండలంలోని ప్రజలు పోలీసులకు సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ఆయన కోరారు.



**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri. **A.R.RATHI.**

Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.

**VERSUS**

**Opponents: Gummala Manjula w/o Srinivas and Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/JGT276/2024 | **1.Gummala Manjula W/o Srinivas** R/o Hno: 1-10-2/A Dharur camp, Tq, Dist: Jagtiyal | **1.Battula Mohan S/O Laxmi Rajam** R/o H.no: A2, Peddapur Camp, Aprs School, Peddapur, Tq, Dist: Jagtial **2. Musipatla Ravi S/o Laxman** R/o H.no: 4-3-86, Beet Bazar Tq, Dist: Jagtial | **13/12/2025** | **Rs.22,46,682/-** |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd., Nanded State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 13/12/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, 'Sahakarsurya', 2nd Floor, Opp. MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

**A.R.RATHI.**

Seal of Arbitral Tribunal **ARBITRATOR**

**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri.**A.R.RATHI.**

Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.

**VERSUS**

**Opponents: Burra Bhargav s/o Laxminarayana and Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/JGT281/2024 | **Burra Bhargav s/o Laxminarayana** R/o 2-2-179, Mochi Bazar, Tq, Dist: Jagtiyal | **1. Katla Srinivas s/o Gangaram** R/o. Hno: 6-2-187, Hanuman wada, Tq, Dist: Jagtial **2. Pulla Mahesh s/o Rayamallu** R/o. Hno: 6-4-92, pochamma wada, Tq, Dist: Jagtial | **13/12/2025** | **Rs.47,64,706/-** |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd., Nanded State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 13/12/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, 'Sahakarsurya', 2nd Floor, Opp.MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

Seal of Arbitral Tribunal **A.R.RATHI.**

**ARBITRATOR**

**NOTICE**

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri **A.R.RATHI.**

Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.

**VERSUS**

**Opponents: Raju Rajaiah S/o Mallaiah and Others**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been served | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/JGT304/2024 | **Raju Rajaiah S/o Mallaiah** R/o Hno:1-26, Abbapuram, Tq, Dist: Jagtial | **1. Raju Gangadhar s/o Mallaiah** R/o. Hno: 1-26, Abbapuram,Tq, Jagtial **2.Sandha Janardhan s/o Mallaiah** R/o: H.no.3-10-2 Dahrur,Tq, Dist: Jagtial | **13/12/2025** | **Rs.19,33,850/-** |

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd., Nanded State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 13/12/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, 'Sahakarsurya', 2nd Floor, Opp.MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

. **A.R.RATHI.**

Seal of Arbitral Tribunal **ARBITRATOR**

# కలప దొంగలు ఇక కటకటాల్లోనే...

## - స్మగ్లర్ల ఆట కట్టించేందుకు డాగ్ స్క్వాడ్. - డాగ్ స్క్వాడ్‌తో కలప దొంగల పట్టివేత..

**సూర్య జగిత్యాల**

జిల్లాలో కలప దొంగలను పట్టుకు నేందుకు అటవీశాఖ అధికారులు చేపట్టిన ప్రత్యేక చర్యలు సత్ఫలి తాలనిస్తున్నాయి. జిల్లా ఆటవీశాఖ అధికారి రవి ప్రసాద్ జిల్లా వ్యాప్తంగా కలప దొంగలను పట్టుకునేందుకు అక్రమ కలప రవాణా నిరోధించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. దీనిలో భాగంగా కలప స్మగ్లర్లను పట్టుకునే కోణంలో ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలం తో అటవీ శాఖ అధికారులు కలప



దొంగల వేట ప్రారంభించారు. జిల్లాలో అత్యధికంగా ఆటవి ప్రాంతాలు ఉన్న రాయికల్ రేంజ్ పరిధిలో అత్యంత విలువైన నాణ్యమైన టేకు కలప లభ్యమవుతుంది. దీనికి ప్రస్తుతం మార్కెట్లో అత్యధిక స్థాయిలో ఈ ప్రాంతంలోని కలపకు ధర పలుకుతుండడంతో స్మగ్లర్లు ఈ ప్రాంతంలోని వన సంపదను కొల్లగొట్టేందుకు నిత్యం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి కాలంలో రాయికల్ రేంజ్ పరిధిలో గత మూడు నెలల కాలం నుండి జరుగుతున్న పలు చెట్ల నరికివేత, కలప స్మగ్లింగ్ వ్యవహా రాలను సీరియస్ గా తీసుకున్న అధికారులు కలప స్మగ్లర్ల ఆట కట్టించేందుకు డాగ్ స్క్వాడ్ ను రంగంలోకి దించారు. రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో దాదాపు 1,82,000 విలువైన టేకు చెట్లను దొంగలు నరికి తరలించిన విషయం సవాల్ గా తీసుకున్న అధికారులు ఈ క్రమంలో కలప దొంగలను పట్టుకునేందుకు డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు ప్రారంభించారు. అటవీ శాఖ జాగిలం కలప దొంగల ఆచూకీ కనిపెట్టాయి. అధికారులు దొంగలను అదుపులోకి తీసుకొని



అటవీశాఖ చట్టం 20/21 సి కింద ప్రకారం సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా రాయికల్, బీర్పూర్, సారంగాపూర్ మండలంలోని ప్రాంతాల్లోనే నాణ్యమైన కలప లభిస్తోందని, ధర్మపురి రేంజ్ పరిధిలో తర్వాతి స్థానాల్లో ఫారెస్ట్ ఉందని అన్నారు. డాగ్ స్క్వాడ్ తో దొంగలు ఎట్టి పరిస్థితులలో తప్పించుకునే అవకాశాలు లేవని స్మగ్లర్లను పట్టుకొని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని కటకటాల్లో కి పంపిస్తామని డి ఎఫ్ ఓ హెచ్చరించారు. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కలప అక్రమ నరికివేతలకు సంబంధించి సమాచారాన్ని తమకు అందించాలని డిఎఫ్ఓ రవి ప్రసాద్ ప్రజలను కోరారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

## - కరీంనగర్‌లో 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్ - సైబర్ క్లబ్' శిక్షణ ప్రారంభం

**సూర్య కరీంనగర్**

మారుతున్న సాంకేతిక యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఉద్ఘాటించారు. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఘనంగా ప్రారంభమైన Fraud Ka Full Stop - Cyber Club Training Programme ను ఆయన లాంఛనంగా ప్రారంభించి, కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, సైబర్ నేరాలు నిత్యం కొత్త రూపాలు సంతరించుకుంటున్న నేపథ్యంలో, సమాజంలో సైబర్ అవగాహన కల్పించడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. కళాశాలల విద్యార్థులు, %చీజజ, చీూా% క్యాడెట్లు




ముందుకొచ్చి ప్రజల్లో డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఒక్కరు సైబర్ సేఫ్టీ అంబాసిడర్లుగా ఎదగాలి" అంటూ విద్యార్థులను ప్రోత్సహించారు.?ఈ కార్యక్రమం సందర్భంగా, సైబర్ మోసాల నుండి ప్రజలు తమను తాము రక్షించుకునేందుకు వీలుగా రూపొందించిన "సైబర్ సేఫ్టీ ప్రతిజ్ఞ" ను పాల్గొన్న విద్యార్థులందరితో ప్రమాణం చేయించారు. వ్యక్తిగత సమాచారాన్ని జాగ్రత్తగా వినియోగించడం, అపరిచిత లింకులు నొక్కకపోవడం, ధృవీకరణ లేకుండా ఆన్‌లైన్‌లో డబ్బులు పంపకపోవడం వంటి ముఖ్యమైన అంశాలు ఈ ప్రతిజ్ఞలో భాగమని అధికారులు తెలిపారు.?సైబర్ సేఫ్టీపై అవగాహన కల్పించే ఈ శిక్షణ కార్యక్రమాలు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆరు వారాల పాటు కొనసాగనున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ప్రారంభోత్సవంలో అడిషనల్ ఎస్పీ వెంకటరమణ, ఏసీపి శ్రీనివాస్ జి, సైబర్ క్రైమ్ ఏసీపీ కొత్వాల్ రమేష్, సీఐ సునీల్, ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ సరిలాల్, సైబర్ క్రైమ్ ఎస్ఐ జోస్న, ఎస్ఐ అనిల్ కుమార్, సైబర్ క్రైమ్ సిబ్బందితో పాటు పలు కళాశాలల విద్యార్థులు, %చీజజ, చీూా% క్యాడెట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## - అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకూ తావివ్వ కుండా, పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికలకు అవసరమైన అన్ని మెటీరియల్స్ సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ,రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14 న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా పిఓ ,ఏపిఓలకు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం గురించి చర్చించారు. ఎక్కడా అలసత్వానికి తావివ్వవద్దని, ఎన్నికల పట్ల ఎవరైనానిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. నోడల్ అధికారులు మరోసారి ఎన్నికల నియమ, నిబంధనలను క్షుణ్ణంగా సరిచూసుకొని పొరపాట్లు దొర్లకుండా




విధులు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రణాళిక ప్రకారం చదివి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి..

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..

## - బోయినపల్లి మోడల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ..

**సూర్య బోయినపల్లి..**

ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి మోడల్ స్కూల్ లో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, విద్యాలయం ఆవరణ, మధ్యాహ్న భోజనం మెనూ, తయారీని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. 7 వ తరగతి గదిలో ఇంగ్లిష్ పాఠం కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి రోజూ స్కూల్‌కు రావాలని విద్యార్థులకు సూచించారు. సిలబస్ ఫిబ్రవరిలో పూర్తి చేయాలని, వార్షిక పరీక్షలకు సాధన చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులందరూ అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడేలా సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు.

# పోస్టల్ బ్యాలెట్‌పై శిక్షణ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్‌పై తహసీల్దార్లు, ఎంపీఓలు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ట్రైనర్లు పీ పీ టీ ద్వారా మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లా డుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుందని తెలిపారు. వారికి సంబంధిత అప్లికేషన్లు ఎంపీడీఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని, వాటిని ఎస్ఈసీ నిబంధనల ప్రకారం నింపి అందజేయాలని సూచించారు. శిక్షణలో శిక్షణ నోడల్ అధికారి శేషాద్రి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీరాజం, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్..

(మొదటి పేజి తరువాయి)

ప్రక్రియను తనిఖీ చేశారు. నామి నేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. బోయినపల్లి జడ్పీ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి, చేయాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీఓ కు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మేర లారీలు అందుబాటులో ఉండాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని ఏఎంసీ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం, తూకం తనిఖీ చేశారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన టార్పాలిన్, వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే సమీప రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్. జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి

**- ర్యాలీలు, మైక్‌సిస్టమ్ కోసం అనుమతులు తప్పనిసరి - నియమావళి ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు**

**- గంగాధర ఎస్సై వంశీకృష్ణ**

**సూర్య గంగాధర**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండ పాటించాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ అన్నారు. ఎన్నికల సందర్భంగా మీడియాకు ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతి ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. శాంతియుత ఎన్నికలు జరిగేలా ప్రతి అభ్యర్థి బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ప్రచారం కోసం కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించే ముందు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి నియమావళి ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచారం శాంతియుతంగా, చట్టబద్ధంగా నిర్వహించాలి. ప్రత్యర్థి అభ్యర్థులపై అసభ్యకర వ్యాఖ్యలు, ప్రేరేపించే ప్రసంగాలు, ద్వేషపూరిత ప్రచారం చేయరాదు.ఓటర్లను డబ్బు, బహుమతులు, మద్యం ద్వారా ప్రభావితం చేయడం చట్ట విరుద్ధంబీ దోషులపై కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందన్నారు.మోటార్ సైకిల్ ర్యాలీలు, పెద్ద సంఖ్యలో వాహనాల ఉపయోగం కేవలం అనుమతి ఉన్నప్పుడే చేయాలన్నారు.రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి ప్రచారం చేయరాదు.పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ అధిక శబ్దంతో ఉపయోగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ర్యాలీలు, బహిరంగ సభల కోసం ఎమ్మార్వో అనుమతి తప్పనిసరి ఎన్నికల ప్రచార ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, ప్రచారవాహనాల ప్రయాణానికి తహసీల్దార్ కార్యాలయం నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని అధికారులు తెలిపారు. రూట్ మ్యాప్, సమయాలు, పాల్గొనబోయే వారిని స్పష్టంగా పేర్కొంటూ అభ్యర్థులు దరఖాస్తు చేయాలని సూచించారు.మైక్‌సెట్, సౌండ్ సిస్టమ్‌ల కోసం కరీంనగర్ రూరల్ ఏసీపీ



అనుమతి అవసరం. ప్రచార వాహనాలపై మైక్‌సెట్‌లు, లౌడ్ స్పీకర్లు, సౌండ్ సిస్టమ్‌లను ఉపయోగించాలంటే ఏసీపీ,డీస్పీ స్థాయి అధికారి నుండి అనుమతి తప్పనిసరి. శబ్ద కాలుష్య నిబంధనలను ఉల్లంఘిస్తే పరికరాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎన్నికల సమయంలో తప్పుడు వార్తలు, ప్రేరేపణాత్మక పోస్టులు, ద్వేషపూరిత ప్రచారం ఎన్నికల శాంతి భద్రతను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ప్రతి అభ్యర్థి జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.సోషల్ మీడియా పోస్టులకు సంబంధించిన నియమావాళి సమయంలో జరిగిన సంఘటనల వీడియోలను తప్పుదారి పోయేలా మార్చి పోస్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనుమానాస్పద, చట్టవిరుద్ధ పోస్టులు కనిపిస్తే సంబంధిత సమాచారం ఇవ్వాలన్నారు.



## దొంగల మర్రి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య కొడిమ్యాల**

సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు. కొడిమ్యాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా బార్డర్ వద్ద ఏర్పాటు చేసిన దొంగల మర్రి చెక్‌పోస్ట్ ను ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తునామని, నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున పోలీసులు అన్ని శాఖల సమన్వయంతో ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్‌ను కఠినంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు."ఓటర్లను ప్రలోభ పెట్టే ఏ చర్యలకు కూడా ఎవరూ పాల్పడవద్దు అని ఎన్నికలకు సంబంధించి అక్రమంగా నగదు, మద్యం లేదా వస్తువులు తరలిస్తే, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు . సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే సీజ్ చేయడంజరుగుతుందని ,అత్యవసర అవసరాలకు నగదు తీసుకెళ్తే తగిన బిల్లులు, పత్రాలు వెంట ఉంచుకోవాలి" అని ఎస్పీ గారు సూచించారు.చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా, పకడ్బందీగా తనిఖీ చేయాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ఎస్పీ గారి వెంట మల్యాల సీఐ రవి, ఎస్ఐ సందీప్ చెక్‌పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో వికలాంగుల హక్కులపై అవగాహన..

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ వికలాంగ దినోత్సవ సందర్భంగా వికలాంగుల అభివృద్ధి హక్కులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతిభ ప్రదర్శన ఆత్మవిశ్వాసం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల ఎంఈఓ రంగనాథ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నిర్లక్ష్యంగా నిలిపిన లారీని ఢీకొట్టిన యువకుడికి తీవ్ర గాయాలు

**- కేసు నమోదు**

**సూర్య, వీణవంక**

వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామం వద్ద సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువ కుడు తీవ్రంగా గాయప డ్డాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జమ్మికుంట మండలం ధర్మారం గ్రామానికి చెందిన గుడిపాటి రామిరెడ్డి (20) అనే యువకుడు డిసెంబర్ 1, 2025 వ తేదిన రాత్రి సుమారు 12.30 గంటల ప్రాంతంలో తన పని నిమిత్తం తన బైక్‌పై చల్లూరు నుంచి మామిడాలపల్లె వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో చల్లూరు సమీపంలో రోడ్డుపై నిర్లక్ష్యంగా, ఎలాంటి పార్కింగ్ సిగ్నల్స్ లేకుండా నిలిపి ఉన్న లారీని రామిరెడ్డి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రామిరెడ్డి తలకు, భుజాలకు, కుడి కాలుకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, 108 అంబులెన్స్ ద్వారా బాధితుడిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం అతడిని వరంగల్‌లోని ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రామిరెడ్డి ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. గాయపడిన రామిరెడ్డి అక్క అయిన కాసర్ల ప్రత్యూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రోడ్డుపై నిర్లక్ష్యంగా వాహనాన్ని నిలిపిన లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని సారంగాపూర్ నామినేషన్ కేంద్రంలో నామినేషన్ల ప్రక్రియను సాధారణ ఎన్నికల ప్రక్రియను ఎన్నికల పరిశీలకులు గాజర్ల రమేష్ పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ లో భాగంగా నామినేషన్ పత్రంలో ప్రతి వివరాలు పూర్తి చేయబడి ఉండాలని ఎక్కడ కూడా అసంపూర్తిగా ఉండకూడదని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ వేసిన పత్రాలను వెంటవెంటనే ఆన్లైన్ నందు అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహమ్మద్ సలీం సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వహిదొద్దీన్,ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



## టిటిడి సేవలను మరింత సమర్థవంతంగా అందించాలి..

**- టిటిడి ఆహ్వానంతో డాక్టర్ ఎస్.ఎల్.ఎన్.టి శ్రీనివాస్ ప్రత్యేక శిక్షణ...**

**సూర్య కరీంనగర్**

తిరుమల,తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలలో భాగంగా డాక్టర్ ఎస్.ఎల్.ఎన్.టి. శ్రీనివాస్ ను టిటిడి ఉద్యోగులు,గ్రూప్ సూపర్వైజర్లు,శ్రీవారి సేవకులకు "ఆపరేషన్స్, సర్వీసెస్,ఆపరేషనల్ స్కిల్స్" పై బోధన చేయుటకు (2డిసెం బర్ 2025 టూ 4 ఫిబ్రవరి 2026) 20బ్యాచులకు పైగా శిక్షణ,అందులో భాగముగా 3వేల మందికిపైగా పాల్గొననున్నారు.సేవా ప్రాంగణాలలో క్రమశిక్షణ, సేవాభావం,భక్తుల నిర్వహణ,కమ్యూనికేషన్, సమన్వయం,ప్రవర్తనా నియమాలు,టీమ్ వర్క్ కార్యనిర్వహణ పట్ల అవగాహన పెంపొం దించేందుకు ఈ శిక్షణలో ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ అవకాశాన్ని దక్కించినందుకు డాక్టర్ శ్రీనివాస్ భగవంతుడు శ్రీవేంకటేశ్వర స్వామివారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రత్యేకంగా టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ (ఐఏఎస్) ఈ గౌరవం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా టిటిడి అందించే సేవలను మరింత సమర్ధవంతముగా తీర్చిదిద్దడం,సేవకుల సేవాభావాన్ని,నైపుణ్యాలను మెరుగు పరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమాలను టీటీడీ, ఐఐఎం, అహ్మదాబాద్,ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్లానింగ్ బోర్డు సంయుక్తముగా నిర్వహిస్తున్నారు.అనంతరం ఐఏఎస్ వెంకయ్య చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని రాబోయే రోజుల్లో శ్రీవారి సేవకుల వ్యవస్థను మరింత భలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాలు చేపట్టి,శ్రీవారి భక్తులకు అందించే సేవలు మెరుగుపరచాలని టీటీడీ ఆలోచన అని చెప్పారు.ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాముల నుంచి శ్రీవారి సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విత్ డ్రా చేసుకోమని కొట్టి బెదిరించిన వారిపై కేసు నమోదు

**సూర్య తంగళ్ళపల్లి**

అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సుంకపాక శరత్, తండ్రి శంకరయ్య,తన గ్రామంలో 1వ వార్డుకు నామినేషన్ వేసినాడు అని అట్టి నామినేషన్ విత్ డ్రా చేసుకోమని,అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన, దేవచంద్రం, సాయి, కంకర రాజు,కంకర కిషన్, ఇంటికి పిలిపించుకొని బెదిరించి చేతులతో కొట్టి విత్ డ్రా చేసుకోపోతే చంపుతామని బెదిరించినారు అని సుంకపాక శరత్ యొక్క పెద్ద నాన్న సుంకపాక దేవయ్య పోలీస్ స్టేషన్ వచ్చి దరఖాస్తూ ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## కరీంనగర్‌లో శాంతిభద్రతల కోసం కఠిన చర్యలు

**- నిషేధాజ్ఞలు 31వ తేదీ వరకు**

**- పోలీసు కమిషనర్ గౌష్ ఆలం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పలుకు నిషేధాజ్ఞలను ఈ నెల 31 వరకు పొడిగించినట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ తెలిపారు. అనుమతి లేకుండా సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడం, ప్రజాసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో శబ్దాల ద్వారా విఘాతం కలిగించడం నిషేధం అని స్పష్టం చేశారు. డీజే సౌండ్లు, అధిక శబ్ద పరికరాల వినియోగంపై నిషేధాన్ని కొనసాగిస్తూ, అవసరమైతే సంబంధిత ఏసిపిల అనుమతి తప్పనిసరి అని చెప్పారు. డ్రోన్స్, పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ ఏయిర్‌క్రాఫ్ట్స్ వినియోగం కూడా భద్రతా కారణాల దృష్ట్యా నిషేధితమని తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఆ నిషేధాన్ని కూడా కొనసాగించారు. నియమాలు ఉల్లంఘిస్తే ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

# కొండగట్టు ప్రమాద బాధితులకు వర్తకసంఘం చేయూత

## - నగదు, బట్టలు, సామాగ్రి అందజేత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ఛాంబర్ ఆఫ్ కామర్స్ (వర్తక సంఘం) జగిత్యాల, హెూల్సేల్ అండ్ రిటైల్ కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల డిఎస్పి రఘు చందర్ హాజరై బాధితులకు బట్టలు,వంట సామాగ్రీ అందజేశారు. డీఎస్పీతో పాటు వర్తక సంఘం అధ్యక్షులు కమాటల శ్రీనివాస్, ఉటూరి నవీన్ లు, వర్తకులు బాధితులను పరామర్శించి వారికి అండగా జగిత్యాల వర్తకులు ఉంటారని అభయమిచ్చి సర్వము కోల్పోయి నిరాశ్రయులైన ఎనిమిది కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున నగదు డిఎస్పి చేతుల మీదుగా అందజేశారు. అగ్ని ప్రమాదానికి గురైన దాదాపు 30 కుటుంబాలకు ఒక లక్ష రూపాయల విలువగల బట్టలు, స్టీలు సామాగ్రి అందజేయడం జేశారు. ఈ సందర్భంగా కమాటాల శ్రీనివాస్, నవీన్ లు మాట్లాడుతూ ఇలాంటి దురదృష్టకర సంఘటన బాధాకరమైన విషయమని మాకు చేతనైన సహాయాన్ని అందజేస్తున్నామని, మేము అందజేసిన నగదు ద్వారా మళ్లీ చిరు వ్యాపారాన్ని కొనసాగించుకొని జీవితాలను ముందుకు సాగించుకునే ప్రక్రియ కు తోడ్పడాలని కోరారు. ప్రజలంతా ఆన్లైన్ వ్యాపారాలను ప్రోత్సహించకుండా స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలని, స్థానిక అవసరాలకు స్థానిక వ్యాపారులు మాత్రమే పెద్ద మనసుతో సహకరిస్తారని, కార్పొరేట్ వ్యాపార సంస్థలు లాభార్జన ధ్యేయంగా పనిచేస్తాయని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదని వారు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల డివిజనల్ పోలీస్ అధికారి రఘు చందర్ మాట్లాడుతూ జగిత్యాల వర్తక సంఘం వారు, వారి అనుబంధ భాగస్వామ్య సంఘాల సహకారంతో ఇంత పెద్ద ఎత్తున బట్టలు తదితర సామాగ్రి అందరికీ అందజేయడమే కాకుండా నగదు రూపేనా కూడా పూర్తిస్థాయిలో నిరాశ్రయులైన ఎనిమిది కుటుంబాలకు ఆర్థికంగా సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఏజెన్సీస్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వూటూరి నవీన్, జగిత్యాల హెూల్ సేల్ అండ్ కిరాణా వర్తక సంఘ అధ్యక్షులు శీల శ్రీనివాస్, ఇత్తడి అండ్ స్టీల్ వ్యాపారుల సంఘ కార్యదర్శి ఉప్పుగండ్ల రవీందర్, గరిపెల్లి సంపత్ కుమార్, జిల్లా రంజిత్ భోనగిరి వాసు (ఫర్టిలైజర్స్), అయిండ్ల రాజిరెడ్డి, సూర రంజిత్, కోటగిరి సంజయ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ సీట్లలో బిసిలను గెలిపించుదాం

**- ప్రజాస్వామిక బిసి ఉద్యమ వేదిక**

**సూర్య, హుజురాబాద్ రూరల్**




ప్రభుత్వం బిసిలను మోసం చేసిన నేపథ్యంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బిసిలను గెలిపించి బిసిల బలాన్ని చాటాలని ప్రజాస్వామిక బిసి ఉద్యమ వేదిక నాయకులు అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో బిసి డిఎఫ్ నాయకులు పర్యటించారు. గ్రామంలో బిసి, ఎస్సీ, ఎస్టీ నాయకులతో మాట్లాడి వారిని చైతన్య పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిలలో సామాజిక చైతన్యం తీసుకురావడం ద్వారా ఐక్యత పెరుగుతుందని అన్నారు. బిసిలను రిజర్వేషన్ల పేరిట ప్రభుత్వం దగా చేసిందని, అందుకే మన ఓటు మనకే అనే నినాదంతో జనరల్ సీట్లలో బిసిలను గెలిపిద్దాం అన్నారు. జనరల్ సీట్లలో బిసిలు పోటీ చేయాలని, ధైర్యం చెప్పడానికి జీవించడానికి బిసి, ఎస్సి, ఎస్టీల ఐక్యత వర్ధిల్లాలని అన్నారు. కానీ అగ్రవర్ణాల మీద పోటీ చేయడానికి ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ధైర్యం చాలడం లేదని, ముందుకు రావడం లేదని, ఇంకా అంధకారంలోనే ఉన్నారని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పోటీ చేసే హక్కు ప్రతి ఒక్క కులానికి ఉంటుందని, ప్రతి ఒక్కరు ముందుకొచ్చి జనరల్ సీట్లో బిసిలు నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య బిసి ఉద్యమ వేదిక మండల కన్వీనర్ సాదుల రవీందర్, భీమోజు సదానందం, గోస్కుల ముత్యం రాజు, కొలిపాక సారయ్య, వేల్పుల రత్నం, ఆళ్ల కేశవులు, పుల్లూరి బిక్షపతి, పులి జగన్నాథం, పెట్టం కుమార్, స్వామి, వేల్పుల ప్రభాకర్, కే. రాజేందర్, తాళ్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

**- సిఐ వెంకటేశ్వర్లు**

**సూర్య రుద్రంగి**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మానాల గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామస్తులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల్లో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును నచ్చిన అభ్యర్థికి వేసుకోవాలన్నారు. ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమల్లో ఉన్నందున అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు, గాని ప్రజలకు గాని ఆటంకాలు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ తో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండల ప్రజలకు పోలీసువారి హెచ్చరిక

**సూర్య వీర్నపల్లి**




వీర్నపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు గ్రామపంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో అక్రమంగా మద్యం నిలువ అమ్మకాలు చేయకూడదని బెల్ట్ షాపులు నడపకూడదు ప్రజలు ఎవ్వరు కూడా సోషల్ మీడియాలో ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదని ఎస్సై వేముల లక్ష్మణ్ అన్నారు.సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం మత్తులో ఘర్షణ వాతావరణంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లోని కిరాణా షాపుల్లో బెల్ట్ దందా సరికాదని అన్నారు.మీకు ఏదైనా సమస్యలు ఉంటే 100 డయల్‌కి ఫోన్ చేయగలరు అన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధపెల్లి మహిపాల్ రెడ్డి తో పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలు కాక పోవడాన్ని నిరసిస్తూ మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ బిఆర్ఎస్ నేత బండారు ముత్తయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరేందుకు రాగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతో గ్రామాలాభివృద్ధి జరిగిందని అన్నారు. ఎల్లావేళలా నేతలకు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో టెట్రా విద్యార్థుల ప్రతిభ


**సూర్య, హుజురాబాద్**




ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో హుజురాబాద్ పట్టణానికి చెందిన టెట్రా హెడ్రాన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతి సాధించారు. జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన 2025-26 లో ఆరోగ్యం, పరిశుభ్రత అంశంలో కే. లక్ష్మీ ప్రసన్న జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైంది.జె.హర్షిత "పునరుత్పాదక శక్తి " అనే అంశంలో తృతీయ బహుమతి సాధించింది. కాగా బహుమతులు అందుకున్న విద్యార్థులను, గైడ్ టీచర్ జి. మృత్యుంజయలని మంగళవారం పాఠశాల కరెస్పాండంట్ ముచ్చ నారాయణ రెడ్డి, డైరెక్టర్లు తిప్పర్తి రమణ రెడ్డి, కోరెం సంజీవ రెడ్డి, సుంకిశాల సంతోష్ రావు, మాడ రాజి రెడ్డి, కేతిరెడ్డి సంపత్ రెడ్డి, పాఠశాల అడ్వైసర్ కడవెరుగు సత్య నారాయణ, ప్రిన్సిపాల్ ఈ. నరేష్‌లు అభినందించారు.

## బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు


**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామంలో బిజెపి పార్టీ నుండి అల్లపు రెడ్డి పద్మ శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, అల్లపురెడ్డి సమ్మిరెడ్డితో పాటు 50 మంది హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. ఈ మేరకు ప్రణవ్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కనపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, పర్లపల్లి రమేష్, పర్లపల్లి ప్రసాద్, సదానందం, గోపాల్ రెడ్డితో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎక్కటి రఘపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**




వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి 45వ జన్మదిన వేడుకలు వీణవంక మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసేదిట్ట అని భావించి వారికి మండల కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించడం జరిగిందని పలువురు కొనియాడారు. ఆయన ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, మసాడి చొక్కా రావు, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, వీరనంద చారి, బొంగోని ప్రశాంత్, కట్కూరి ఉపేందర్ రెడ్డి, జున్నుతుల మల్లారెడ్డి, జడల శ్రీకాంత్, గుంపుల గట్టయ్య, రాచపల్లి సంపత్, ఎల్కపల్లి తిరుపతి పాల్గొన్నారు.

## ఇద్దరు కరీంనగర్ ప్రముఖ కవులకు హరిదా రచయితల సంఘం నిజామాబాద్ వారి కవితా పురస్కారం

**సూర్య కరీంనగర్ టౌన్**





కరీంనగర్ కు చెందిన ప్రముఖ కవులు అయిన సబ్బని లక్ష్మీనారాయణ, అన్నవరం దేవేందర్‌లకు నిజామాబాద్ హరిదా రచయితల సంఘం వారి కవితా పురస్కారం లభించింది. వారికి ఈ పురస్కారమును తేది:4-12-2025 నాడు హరిదా సరస్వతీరాజ్ సాహిత్యోత్సవంలో నిజామా బాద్ లో ప్రదానం చేస్తారు. ముఖ్యంగా ఇది తెలంగాణ భాషలో రాసిన కవిత్వానికి బహుమతి. వెయ్యి రూపాయల నగదు బహుమతితో పాటు సత్కారం ఉంటుంది. కరీంనగర్‌కు చెందిన ఇద్దరు ప్రముఖ కవులకు బహుమతులు రావడం పట్ల కరీంనగర్, శ్రీ అరబిందో సొసైటీ అధ్యక్షుడు, ప్రముఖ ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, కార్యదర్శి ఉప్పల రామేశం, సాయినగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు బొజ్జ రాజు, కార్యదర్శి సురేందర్ రెడ్డి, బొమ్మకల్ రైతు సంఘం నాయకులు కె. నారాయణ రెడ్డి, శరత్ సాహితీ కళా స్రవంతి కరీంనగర్ కార్యదర్శి సంకేపల్లి నాగేంద్రశర్మ, రాష్ట్ర శాలివాహన సంఘ నాయకులు ఛత్రపతి శ్రీనివాస్ మరియు కరీంనగర్ సాహితీ మిత్రులు అభినందనలు తెలియ చేశారు.

## నామినేషన్ సెంటర్లను పరిశీలించిన ఇంచార్జ్ ఎంపీడీవో

**సూర్య వీర్నపల్లి**




వీర్నపల్లి మండల కేంద్రం లోని మద్దిమల వీర్నపల్లి పలు గ్రామాలలో నామినేషన్ సెంటర్లను ఇంచార్జ ఎంపీడీవో శ్రీలేఖ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భవిష్యత్ అవసరాలు తీరేలా సెట్ బ్యాక్ తో నిర్మాణాలు చేపట్టాలి

## - రాబోయే వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో భవిష్యత్ తరాలకు సౌకర్యవంతంగా ఉండేలా లేవుట్ ప్రకారం సెట్ బాక్ తీసుకొని ఇంటి,వాణిజ్య సముదాయాలు నిర్మించే విధంగా కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.మంగళవారం క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూజగిత్యాల పట్టణం,జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనిలో 37 మంది వాటర్ మెన్ లు ఉన్నా నీటి సమస్య వస్తుందని,ప్రజలకు నీటి సరఫరా లో సమస్య లేకుండా వాటర్ మెన్ లను అధికారులు పర్యవేక్షించాలన్నారు. అమృ త్2.0 కార్యక్రమంలో నిధులు అందుబాటులో ఉన్నాయని తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. రాబోవు వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ పై ఆధారపడకుండా,తాగు నీటికి శాశ్వత ప్రాతిపదికన ప్రత్యా మ్నాయ చర్యలు చేపట్టాలని,నీటి సరఫరా కు మోటార్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ధర్మసముద్రం , ఎస్ కె ఎన్ ఆర్ వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ ల పనులు శరవేగంగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవా లని అన్నారు. అర్బన్ హౌసింగ్ కాలని లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా వాణిజ్య సముదాయాలు (వెండింగ్ జోన్) ఏర్పాటుకు స్థల పరిశీలన చేపట్టాలని అధికారులకు సూచించారు.పట్టణం హరిత హారం లో భాగంగా నాటిన మొక్కల సంరక్షణ కు చర్యలు తీసుకోవాలని,మొక్కలు లేని దగ్గర మొక్కలను నాటాలని అన్నారు.జగిత్యాల పట్టణంలో భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని లేవుట్ ప్రకారం సెట్ బాక్ తీసుకొని ఇంటి, వాణిజ్య సముదాయాలు నిర్మించే విధంగా కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, డి ఈ ఆనంద్, టి పి ఓ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ లు చాంద్ పాషా,కొలగాని సత్యం, దుమాల రాజ్ కుమార్, టి పి బి ఓ శ్రీకర్, ఎ ఈ లు అనిల్,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరాన్ని వినియోగించుకోవాలి

## - జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

**సూర్య కోరుట్ల టౌన్.**



జగిత్యాల మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణ శిబిరం డిసెంబర్ 1నుండి వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఈ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వ ఆసుపత్రు లలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పి హెచ్ సి ఐలాపూర్ లో ఆశా డే సమావేశం తెలిపారు.గర్భిణీ మహిళలకు సేవలు ఏవిదంగా అందుతున్నాయని,వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు.గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు.తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు,ఆశవర్కర్,ఏ ఎన్ ఎం,సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు.పురుషులకు మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు.ఆశా డే సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు సమీనా సూపర్వైసర్ ధనుంజయ్, నాగభూషన్ ఫార్మాసిస్ట్ ఏ ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉద్యోగులకు ఓడీ సౌకర్యం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 3న బుధవారం దివ్యాంగ ఉద్యోగులందరికీ ఆదర్ డ్యూటీ (ఓడీ )సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు.
మహిళలు, పిల్లలు, వికలాంగుల, ప్రభుత్వ సీనియర్ సిటిజెన్స్ విభాగం ప్రభుత్వంకు నివేదించిన దృష్ట్యా అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్బంగా రాష్ట్రము లోని అన్ని జిల్లాల్లో నిర్వహించే వేడుకల్లో పాల్గొనేందుకు వీలుగా ఈ నెల 3న దివ్యంగులయిన ఉద్యోగుకందరికీ ఓడీ సౌకర్యం ను జీ. వో. ఆర్. టి. నెంబర్. 1683 ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామ కృష్ణా రావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారని దివ్యంగ ఉద్యోగుల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

# ఘనంగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

**సూర్య కోరుట్ల**




కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్ లో ప్రతి ఏడాది లాగే డిసెంబర్ 2న మంగళవారం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. 1994లో జరిగిన భోపాల్ గ్యాస్ విపత్తులో ప్రాణాలు కోల్పోయిన నిరపరాధు లకు అంకితమిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ పారిశ్రామిక విపత్తులు, మానవ నిర్లక్ష్యం వల్ల ఏర్పడే కాలుష్యం, పర్యావరణంపై వాటి తీవ్రమైన ప్రభావం గురించి విద్యార్థి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గాలి, నీరు, నేల వంటి వివిధ రకాల కాలుష్యాన్ని నియంత్రించాల్సి న అవసరం, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాల్సిన బాధ్యత గురించి వివరించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు కాలుష్య నియంత్రణపై వ్యాసరచన పోటీ నిర్వహించగా, విజేత లకు స్కూల్ యాజమాన్యం బహుమతులు అందజేసింది. ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మన్నెంపెల్లి గ్రామాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతా

## - సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించండి

### -సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సుధగోని శారద లక్ష్మీనారాయణ

**సూర్య తిమ్మాపూర్**

గ్రామస్తులు తమకు ఓటు వేసి సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించాలని మన్నెంపెల్లి గ్రామాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ అభ్యర్థి సుధగోని శారద లక్ష్మీనారాయణ గౌడ్ పేర్కొన్నారు.మంగళవారం మన్నెంపెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సుదగోని శారద లక్ష్మీనారాయణ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సుదగొని శారద లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ గతంలో తిమ్మాపూర్ మండల అధ్యక్షురాలుగా పనిచేశామని పేర్కొన్నారు. ఎంపీపీగా పని చేసిన కాలంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిపామని చెప్పారు. అదేవిధంగా లక్ష్మీనారాయణ గౌడ్ పోరండ్ల సింగిల్ విండో చైర్మన్ గా పని చేశారని సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం పాటు పడ్డారని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నామని ప్రజలందరితో సంబంధాలు కలిగి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నామని తెలిపారు. గ్రామస్తులు తమకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో సర్పంచ్ గెలిపించాలని శారద లక్ష్మీనారాయణ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పథకాలు సాధించిన జగిత్యాల విద్యార్థులు

**సూర్య జగిత్యాల అర్బన్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో నవంబర్ 27, 28, 29, 30 తేదీలలో ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 28 వ జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించగా 21 రాష్ట్రాలకు చెందిన 800 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన క్రీడాకారులు పాల్గొని 8 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. కె. చైతన్య జూనియర్స్ కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకం, బి. సౌమిత్ రాజ్ వెండి పథకం సాధించగా సి హెచ్. శ్రీనిధి కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకం, కటా విభాగంలో కాంస్య పథకం, కె. రిషిక కుమితే ( ఫైట్ ) విభాగంలో వెండి పథకం కటా విభాగంలో కాంస్య పథకం ఎం. లాస్యశ్రీ అండర్ -14 ఇయర్స్ కుమితే ( ఫైట్ ) లో కాంస్య పథకం, కటా లో కాంస్య పథకం సాధించారని అన్నారు.పథకాలు సాధించిన విద్యార్థులను ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఆఫీసియల్ వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ మర్రిపెల్లి లింగయ్య,ఆనంతుల కాంతారావు తదితరులు అభినందించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస రైతు సంఘంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం రేకుర్తి హాస్పిటల్ కరీంనగర్ సంయుక్తంగా నిర్వహించగా పొలాస పరిసర గ్రామాల నుంచి 88 మంది హాజరయ్యారు. కాగా డాక్టర్ వారిని పరీక్షించి 43 మంది ఆపరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి వారిని ఉచిత రవాణా ద్వారా రేకుర్తి హాస్పిటల్ కు పంపడం జరిగింది. ఆపరేషన్ రేపు ఉదయం నిర్వహించి మరుసటి రోజున పొలాసకు చేర్చగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ల శంకర్, ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల్ల శ్రీహరి, డిసి తాటిపాముల వినోద్ కుమార్, చార్టెర్ ప్రెసిడెంట్ శ్రీరాములు సుదర్శన్ లయన్ సభ్యులు చిలుక రాజన్న, మానపురి శ్రీనివాస్, పొన్నగంటి సతీష్, కే మధుకర్, మేళ్ళ గంగరాజం ఎడ్ల రవి (మెడికల్), జయరాం సురేష్ గ్రామ యువజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఆడిట్ బృందం తనిఖీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల మేరకు అకాడమిక్ ఆడిట్ బృందం తనిఖీల్లో భాగంగా హుజరాబాద్ కళాశాల ప్రిన్సిపల్ డా. పి. ఇందిరా దేవి డా. శ్రీనివాస్ అకాడమిక్ ఆడిటర్ సలహాదారులుగా కళాశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని విభాగాలను సంయుక్తంగా సూక్ష్మంగా పరిశీలించారు. వివిధ విభాగాల అధ్యాపకులు ఆయా రంగాల్లో విద్యార్థులు సాధించిన విజయాలను అంశాల వారిగా సమర్పించారు.తదనంతరం ముగింపు సమావేశంలో వారు మాట్లాడుతూ కళాశాలలోని వసతులు, వనరులు పై సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలోని వివిధ విభాగాలు సమన్వయంతో పని చేసినప్పుడు కళాశాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ, ఇన్చార్జి ప్రిన్సిపల్ డా.ప్రమోద్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య, కోఆర్డినేటర్ డా.వాసవి, అకాడమిక్ కోఆర్డినేటర్ రామచంద్రం, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా.సంగీత రాణి, రహీం,డా. శ్రీలత, నీరజ, డా. సుజాత, మల్లికార్జున్, డా. జమున ఇతర అధ్యాపక అధ్యాప కేతర బృందం పాల్గొన్నారు.

# సింగరేణి లో బొగ్గు మైనింగ్ వ్యర్థాల నుంచి కీలక ఖనిజాల వెలికితీత కు ఒప్పందం

**-సీఎస్ఐఆర్-ఐఎంఎంటీతో సింగరేణి సంయుక్త అన్వేషణ -సీఎండీ నునావత్ బలరామ్ నాయక్ సమక్షంలో కీలక ఒప్పందం**
**-కీలక ఖనిజ స్వయం సమృద్ధి లో గొప్ప ముందుడుగు : సీఎండీ ఎన్.బలరామ్ -స్వదేశీ సాంకేతికతో వ్యర్థాల నుంచి విలువైన**
**-ఖనిజాల వెలికితీత : ఐఎంఎంటీ డైరెక్టర్ డాక్టర్ రామనుజ నారాయణ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి వ్యాప్తంగా ఉన్న బొగ్గు మైనింగ్ వ్యర్థాల నుంచి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, ఇతర కీలక ఖనిజాలను అన్వేషించి వాటిని వెలికి తీసేందుకు ప్రముఖ పరిశోధన సంస్థ సీఎస్ఐఆర్– ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్–ఐఎంఎంటీ) తో సంయుక్త భాగస్వామ్యంలో పని చేసేందుకు సింగరేణి కాలరీస్ కీలక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా సింగరేణి ప్రాంతాల్లో షేల్, మట్టి, సాండ్స్టోన్, గ్రానైట్ రాళ్లు, బొగ్గు ఫ్లై యాష్, బాటమ్ యాష్ లలో నిక్షిప్తమై ఉన్న కీలక ఖనిజాలను వెలికితీయనున్నారు. మంగళవారం సింగరేణి సీఎండీ నునావత్ బలరామ్ నాయక్ సమక్షంలో ఈ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించేందుకు అనుగుణంగా ఇరుపక్షాలు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. కీలక ఖనిజ రంగంలో పరస్పర సహకారం కోసం ఈ ఏడాది జూన్ లో తొలుత ఒక అవగాహన కుదుర్చుకున్నామని, తాజా ఒప్పందంతో ఈ ప్రాజెక్టు ప్రారంభానికి బలమైన ముందడుగు పడిందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతంలోని ఓపెన్ కాస్టు గనుల్లో, ఎస్టీపీపీ నుంచి వెలువడుతున్న ఫ్లైయాష్, బాటమ్ యాష్లో, ఇక్కడి గుట్టల్లో కీలక ఖనిజాల ఉనికిని ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబడిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ఫ్లై యాష్ లో కూడా వీటిని కనుగొనడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే మణుగూరుకు సమీపంలోని దుర్గం గుట్ట బ్లాకులో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు శాంపిల్స్ ద్వారా నిర్ధారించారని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో 14 రకాల ఖనిజాల ఉనికి కనుగొనబడిందని, వీటిలో లాంథనం, సీరియమ్, ప్రసియోడీమియం వంటి 6 రకాల లైట్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, అలాగే ఇట్రియం, స్కాండియం, డిస్ప్రోజియం వంటి 8 రకాల హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని కనుగొన్నామని, వీటిపై ఇంకా సంపూర్ణ పరిశీలన, విశ్లేషణ, లాభదాయకత శాతాన్ని బట్టి ఉత్పత్తి ప్రక్రియ వంటి అంశాలను ఐఎంఎంటి సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఎంటీ డైరెక్టర్ డాక్టర్ రామానుజ నారాయణ్ మాట్లాడుతూ.. పారిశ్రామిక వ్యర్థాల నుండి క్రిటికల్ మినరల్స్ వెలికితీత, స్వదేశీ సాంకేతిక పద్ధతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమన్నారు. భారతదేశంలో గ్రీన్ టెక్నాలజీ కి అవసరమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, క్రిటికల్ మినరల్స్ భద్రత దిశగా ఇది గొప్ప ముందడుగు అన్నారు. ఇది లాభదాయకంగా ఖనిజాల వెలికితీత అవకాశాలకు బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పంద పత్రాలపై సి ఎస్ ఐ ఆర్ – ఐఎంఎంటి చీఫ్ సైంటిస్ట్ మరియు హైడ్రో & ఎలక్ట్రో మెటలర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాశీ సంజయ్, సింగరేణి సంస్థ నుండి కార్యక్రమంలో డైరెక్టర్(పి అండ్ పి) కొప్పుల కె.వెంకటేశ్వర్లు సంతకాలు చేశారు. ఈడీ ఎస్టీపీపీ చిరంజీవి, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ బి.శ్రీనివాస్, జీఎం చింతల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

**-సిఐటియు నాయకులు వేల్పుల కుమారస్వామి, ముత్యం రావు**

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి సిఐటియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, కార్యదర్శి ఎ.ముత్యం రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సీఐటీయూ అనుబంధ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ కమిటీ సమావేశం కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర 5వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఆ మహాసభల పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కుమారస్వామి, ముత్యంరావు మాట్లాడుతూ ఈనెల 7 నుండి 9 వరకు మెదక్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలు జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని, మోడీ తెచ్చిన 4 లేబర్ కోడ్లు అమలుకు ముందే కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 282 తీసుకువచ్చి 8 గంటల పని సమయాన్ని 10 గంటలకు పెంచిందని అన్నారు. ఇప్పటికే మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వారం రోజుల కిందట కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చామని, వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు రమణ, సమ్మక్క, రామ లక్ష్మీ, రవీందర్, సారయ్య, శోభన్, సాగర్, శేకర్, సంతోష్, ప్రతాప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగులకు ఓడీ సౌకర్యం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 3న బుధవారం దివ్యాంగ ఉద్యోగులందరికీ ఆదర్ డ్యూటీ (ఓడీ )సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు.

## జాప్యం లేకుండా సిఎంపిఎఫ్ సేవలు

**-కమిషనర్లు హరిపచౌరి, డా. కె.గోవర్ధన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు హరిపచౌరి, డా. కె.గోవర్ధన్ లు అన్నారు.మంగళవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు, ఉద్యోగులతో “ప్రయాస్” పై అవగాణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ముందుగా కమిషనర్ ఎన్ సి డబ్ల్యు ఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 515 పి.పి.ఓ ఆర్డర్స్ ను పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం కు అందజేశారు.ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి మాట్లాడుతూ సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సి–కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.సిఎంపిఎఫ్ క్లెయిమ్స్, రివైజ్డ్ పెన్షన్ పై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సీనియర్ పిఓలు పి.రాజేశం, ఎల్.రవిచంద్ర, ఫైనాన్స్ అధికారి భరత్, సిఎంపిఎఫ్ సిబ్బంది అనిత, మనోహర్, ప్రదీప్ రెడ్డి తో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఆడిట్ బృందం తనిఖీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల మేరకు అకాడమిక్ ఆడిట్ బృందం తనిఖీల్లో భాగంగా హుజరాబాద్ కళాశాల ప్రిన్సిపల్ డా. పి. ఇందిరా దేవి డా. శ్రీనివాస్ అకాడమిక్ ఆడిటర్ సలహాదారులుగా కళాశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని విభాగాలను సంయుక్తంగా సూక్ష్మంగా పరిశీలించారు. వివిధ విభాగాల అధ్యాపకులు ఆయా రంగాల్లో విద్యార్థులు సాధించిన విజయాలను అంశాల వారిగా సమర్పించారు.తదనంతరం ముగింపు సమావేశంలో వారు మాట్లాడుతూ కళాశాలలోని వసతులు, వనరులు పై సంతృప్తి వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవానికి కృషి చేయండి

**-పదవుల కంటే నాయకులే ముఖ్యం-గ్రామాల్లో సర్పంచుల గెలుపే నా ధ్యేయం**
**- గ్రామ సమస్యలను నా దృష్టికి తీసుకురండి**
**- సంక్షేమ పథకాలు గ్రామంలో ప్రజలకు వివరించండి.- వొడితల ప్రణవ్**

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామ పంచాయతీలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులతో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి పేద ప్రజల అభ్యున్నతికి చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అందరూ ఐక్యతగా ఉండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ప్రతి ఇంటికి గడప గడపకు వెళ్లి ఓటర్ ను కలుసుకొని ఓటు వేయమని కోరాలని, గ్రామాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వివరించాలని తెలిపారు.పోటీ చేసిన అభ్యర్థులు గెలవడానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఇల్లందకుంట మండల కాంగ్రెస్ నాయకులు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## అధిక లాభాలకై రైతులు ఉద్యాన పంటలు వేయాలి

**సూర్య మేడిపల్లి/ భీమారం**



మండలంలోని లింగంపేట్, దేశాయిపేట్, గోవిందారం గ్రామాలలోని రైతుల కూరగాయల క్షేత్రాలను సోమవారం రోజు జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జి శ్యాంప్రసాద్ పరిశీలించి రైతులకు తగిన సలహాలు ఇచ్చారు. ఈ సమయంలో కూరగాయల తోటలకు ఆశించే వివిధ రకాల చీడపీడల గురించి, వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. రైతులు ఒకేసారి విత్తుకోకుండా రెండు మూడు దఫాలుగా నాటుకుంటే మార్కెట్లో మంచి రేటు పొందవచ్చని సూచించారు. ఒకే రకమైన కూరగాయలు కాకుండా వివిధ రకాల కూరగాయలు నాటుకుంటే అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పథకాలు సాధించిన జగిత్యాల విద్యార్థులు

**సూర్య జగిత్యాల అర్బన్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో నవంబర్ 27, 28, 29, 30 తేదీలలో ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 28 వ జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించగా 21 రాష్ట్రాలకు చెందిన 800 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన క్రీడాకారులు పాల్గొని 8 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. కె. చైతన్య జూనియర్స్ కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకం, బి. సౌమిత్ రాజ్ వెండి పథకం సాధించగా సి హెచ్. శ్రీనిధి కుమితే ( ఫైట్ ) విభాగంలో బంగారు పథకం, కటా విభాగంలో కాంస్య పథకం, కె. రిషిక కుమితే ( ఫైట్ ) విభాగంలో వెండి పథకం కటా విభాగంలో కాంస్య పథకం ఎం. లాస్యశ్రీ అండర్ -14 ఇయర్స్ కుమితే ( ఫైట్ ) లో కాంస్య పథకం, కటా లో కాంస్య పథకం సాధించారని అన్నారు.పథకాలు సాధించిన విద్యార్థులను ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఆఫీసియల్ వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ మర్రిపెల్లి లింగయ్య,ఆనంతుల కాంతారావు తదితరులు అభినందించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యా ల రూరల్ మండలం పొలాస రైతు సంఘంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం రేకుర్తి హాస్పిటల్ కరీంన గర్ సంయుక్తంగా నిర్వహించగా పొలాస పరిసర గ్రామాల నుంచి 88 మంది హాజరయ్యారు. కాగా డాక్టర్ వారిని పరీక్షించి 43 మంది ఆపరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి వారిని ఉచిత రవాణా ద్వారా రేకుర్తి హాస్పిటల్ కు పంపడం జరిగింది.